# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్ర వారం, ఫిబ్రవరి 17, 2012

పదహారవ సమావేశము, సంపుటము I, న ంబరు. 4

ఖరనామ సం. మాఘ బ . 10

**FRIDAY, THE 17TH FEBRUARY, 2012**

**SIXTEENTH SESSION, VOLUME I, NO.4**

**28 TH MAGH, 1933 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |

శ్రీ సూరజ్ బహదూర్
శ్రీ కె. రాజ్‌కుమార్
శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి
శ్రీ ఎస్. రామనరసింహం

| | | |
|---|---|---|
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## శుక్ర వారం, ఫిబ్రవరి 17, 2012

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

3. 2012–2013 వార్షిక బడ్జెటు సమర్పణ.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2012, ఫిబ్రవరి 17వ తేది, శుక్రవారం**

**పదహారవ సమావేశపు ఐదవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

MR.CHAIRMAN: All the five adjournment motion notices have been disallowed. You come under Rule 70 ( Call Attention).

The first adjournment motion notice given by Sri Jalli Wilson Garu and others regarding the need to bring an enactment for proper utilization of funds allotted under S.C. , S.T. sub plan, has been disallowed.

The second adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding renotification for DSC so as to make B.Ed., candidates eligible for SGT posts, cancellation of T.E.T. etc, has been disallowed.

The third adjournment motion notice given by Sri M.V.S. Sarma Garu and others regarding the need to discuss about the Raids and Firing by the Police on Girijans in Chintapalli Agency area of Vishakapatnam District, has been disallowed.

The fourth adjournment motion notice given by Sri K.S. Lakshmana Rao Garu regarding the need to discuss about the eligibility conditions to S.G.T. Posts, appointments in model Schools and T.E.T. examination, has been disallowed.

The fifth and the last adjournment motion notice given by Sri Naradasu Laxman Rao Garu regarding the need to adopt a resolution in the Council to introduce a Bill in Parliament for formation of separate Telangana State, has also been disallowed.

(టీఆర్ఎస్ సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శాసన మండలిలో వెంటనే తీర్మానం చేయాలి" అనే ప్లకార్డ్‌ను ప్రదర్శించసాగారు.)

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, మేము ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని రెండు నిమిషాలు చదివే అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, ఒక్క నిమిషం మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. మూడు రోజులు వృథా అయిపోయాయి.

(ఇతర ప్రతిపక్ష సభ్యులు తాము ఇచ్చిన వాయిదా తీర్మానంపై రెండు నిమిషాల పాటు మాట్లాడే అవకాశం ఇవ్వమని కోరసాగారు.)

మిస్టర్ ఛైర్మన్ ః విల్సన్ గారు ఒక నిమిషం మాట్లాడండి.

శ్రీ జల్లి విల్సన్ ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. మన రాష్ట్రంలోని దళితులు, గిరిజనుల అభివృద్ధి కోసం, వారికి ఉపాధి కోసం ప్రణాళికలో "ఎస్సీ, ఎస్టీ ఉప-ప్రణాళిక" అనేది ఒకటి ఏర్పాటు చేసి నిధులను కేటాయిస్తున్నా అవి సరిగా సద్వినియోగం కావడం లేదు. వారికి కేటాయించిన నిధులను ఇతర పథకాలకు దారి మళ్లించడమనేది జరుగుతుంది. దీనిని నియంత్రించేందుకు, వారికి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించేందుకు ఒక ప్రత్యేకమైన చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తమరి ద్వారా కోరుతున్నాను. ఈ అంశంపైననే రాష్ట్రంలోని దళిత ఉద్యమ నాయకులు, దళిత సంఘాలన్నీ కూడా డిమాండ్ చేయడం జరుగుతుంది. దీనిని కొద్దిగా సానుకూలంగా పరిశీలించి, అంగీకరించవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఉపాధ్యాయ ఉద్యోగానికి అర్హత బి.ఈడీ., డీ.ఈడీ., మాత్రమే ఉంటే దానికి అదనంగా "టెట్"ను కూడా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించి నిర్వహిస్తోంది. షుమారు 4.50 లక్షల మంది బి.ఈడీ, డీ.ఈడీ చేసినటువంటి వాళ్లు రాష్ట్రంలో ఉన్నారు. దీని వల్ల వాళ్లకు చాలా నష్టం జరుగుతోంది. ఈ "టెట్" ను రద్దు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. డిఎస్సీ అభ్యర్థుల వయోపరిమితి కట్ ఆఫ్ డేట్ 1.7.2012గా పెట్టారు. దానికి బదులు 1.7.2011గా మార్చాలని విద్యార్థులు కోరుతున్నారు. ఇది చాలా న్యాయమైన కోరిక. కట్ ఆఫ్ డేట్ 1.7.2012 వల్ల చాలామందికి అన్యాయం జరుగుతుంది.

అదే విధంగా, బి.ఈడీ., చేసిన అభ్యర్థులను కూడా "ఎస్‌జిటీ" పోస్టులకు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించాలి. తరువాత, మణిపూర్, బీహార్, అస్సాం, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు "టెట్" ను అమలుచేయకుండా ఐదు సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం నుండి మినహాయింపు తీసుకున్నారు. మన రాష్ట్రం కూడా తీసుకొనే అవకాశం ఉంది కాబట్టి ఆ విధంగా మినహాయింపు తీసుకొని వారికి న్యాయం చేయాలని కోరుతున్నాం. చివరిగా, ఈ అంశాలన్నింటిపై నిపుణుల చేత పరిశీలింప జేసి, నిరుద్యోగ సంఘాలతో కూడా మాట్లాడి ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది. ఇప్పటికైనా, అందరి ఆలోచనలను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. టెట్ వల్ల దాదాపు 4.50 లక్షల మంది విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది కాబట్టి దీనిని ప్రభుత్వం పరిశీలించాలని, వారికి న్యాయం చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః అధ్యక్షా,..

MR. CHAIRMAN ః Mr. Laxman Rao I am not calling you. I am calling Mr. M.V.S. Sarma.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం )ః అధ్యక్షా, బుధవారం తెల్లవారు జామున విశాఖపట్టణం జిల్లా చింతపల్లి ప్రాంతంలోని రాళ్లగడ్డ అనే గ్రామంలో నివసించే 200 గిరిజన కుటుంబాల ఇళ్లకు బయట గొళ్లాలు పెట్టి, వారి ఇళ్ల మీద పోలీసులు దాడి చేసి విచక్షణా రహితంగా కొట్టారు. వారిలో ఇద్దరు గర్భిణీ స్త్రీలు, రామారావు అనే ఒక వికలాంగ విద్యా వాలంటీర్ కూడా ఉన్నారు. నేను విద్యా వాలంటీర్‌ను, వికలాంగుడనని చెప్పినా కూడా వినిపించుకోకుండా పోలీసులు అతని బుర్ర పగులకొట్టారు. ఆరు కుట్లు కూడా పడ్డాయి. ఇదంతా నక్సలైట్లు కాఫీ తోటలను కొంతమందికి పంచిపెట్టారనే నెపంతో ఆ గ్రామ గిరిజనుల మీద కేసులు బనాయించి వేదిస్తున్నారు. నక్సలైట్లతో ఇన్‌వాల్వ్ అయి ఉన్నవాళ్లకు, నేరస్థులకు మిగతా గిరిజనులకు మధ్య తేడా చూడకుండా పోలీసులు గిరిజనుల మీద దాడి చేసిన వైఖరి ఎంతైనా ఖండించదగినదని మీ ద్వారా హోం శాఖ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదే తరహాలో గత సంవత్సరం డిసెంబర్,1 న పెదబయలు అనే గ్రామంలో కూడా జరిగింది. ఈ రెండు సంఘటనల వల్ల ఆ ప్రాంత ప్రజలలో ప్రభుత్వం పట్ల విపరీతమైన ద్వేషం, ఆగ్రహం కలుగుతోంది. గిరిజన సమస్యలను పరిష్కరిస్తామని శాసన మండలి, శాసన సభ సభ్యులందరూ ఇటీవల అరకు ప్రాంతానికి వెళ్లారు. పరిష్కరిస్తామని చెప్పిన తరువాత కూడా పోలీసుల దాడి జరిగిందంటే.. ఈ మచ్చ చట్ట సభలపై ఉంటుందని, వాళ్లు మనలను కూడా అదే విధంగా తిట్టుకుంటారని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. హోం శాఖ ఆ సంఘటనపై జుడిషియల్ విచారణ అనేది ఆర్డర్ చేసి పోలీసులు ఎందుకు అతిగా వ్యవహరించారనేది తేల్చాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః అధ్యక్షా,...

(సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు “తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శాసన మండలిలో వెంటనే తీర్మానం చేయాలి” అనే ప్లకార్డ్‌ను ప్రదర్శిస్తూ మాట్లాడం మొదలు పెట్టసాగారు.)

MR. CHAIRMAN ః I have not allowed you Mr. Laxman Rao. This is very bad. I am not allowing you. ప్లకార్డ్‌ను ప్రదర్శిస్తే అనుమతించను. అది తీసివేయండి. This is not an exhibition. ఇది చట్ట సభ. ప్లకార్డ్ ఉంటే మీరు మాట్లాడేది రికార్డులోకి ఏమి వెళ్లదు. Nothing will go on record. మీకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. ఇంక ప్లకార్డ్ ఎందుకు? You have to follow certain standards in the House. Don't degrade the status of the House.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ( మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) : అధ్యక్షా, చట్ట సభల గౌరవానికి భంగం ఏమి కలిగించడం లేదు.

(అంతరాయం)

(శ్రీ నారదాసు లక్ష్మణరావు ప్లకార్డ్‌ను తీసివేసి మాట్లాడడం మొదలు పెట్టారు.)

అధ్యక్షా, నాలుగు రోజుల నుండి వాయిదా తీర్మానం ఇస్తుంటే ఈరోజు కనీసం చదవడానికైనా అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2009 వ సంవత్సరం, డిసెంబర్,9 వ తేదీన కేసీఆర్ గారి ఆమరణ నిరాహార దీక్షను విరమింపజేయాలని చెప్పి కేంద్ర హోం శాఖామాత్యులు చిదంబరం గారు స్వయంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నాం అని తెలియజేస్తూ, దానికంటే ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు" తీర్మానం ప్రవేశపెట్టాలని సిఫారసు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది.

10.10am

అప్పటి నుండి ఇప్పటివరకు ప్రవేశపెట్టడం జరగలేదు. పోయిన సమావేశాలలో ఇంద్రసేనారెడ్డిగారు, సుధాకర్ రెడ్డిగారు, మేము అంతా కలిసి పెద్దల సభ నుండి ఒక సూచన చేసి కేంద్రానికి పంపాలని, ఒక అమికబుల్ సెటిల్‌మెంట్ తీసుకువచ్చి ఈ యొక్క అనిశ్చిత పరిస్థితికి చరమగీతం పాడాలని ఒక అప్లికేషన్‌ను కూడా ఇవ్వడం జరిగింది. కానీ ఆ రోజు నుండి ఈ రోజు వరకు దాని మీద నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు ( కృష్ణా, గుంటూరు ): అధ్యక్షా, రెండు అంశాలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను. రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం నుండి 355 మోడల్ స్కూల్స్ పెట్టారు. 7100 టీచర్ పోస్టులు భర్తీ చేయబోతున్నారు. అయితే ఆ టీచర్ పోస్టులకు అప్లై చేయాలంటే తప్పనిసరిగా ఇంగ్లీషు మీడియంలో చదివి ఉండాలనే నిబంధన పెట్టారు. ఆ నిబంధన తొలగించాలని మీ ద్వారా కోరుతున్నాను. రెండవది, డిఎస్‌సికి అప్లై చేయాలంటే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ''టెట్'' అనే కొత్త ఎగ్జామ్ పెట్టారు. 2012 జనవరిలో జరిగిన ''టెట్'' ఎగ్జామ్‌లో సిలబస్ పరిధికి మించి ప్రశ్నలిచ్చారు. ఆ ''టెట్'' ఎగ్జామ్ రద్దు చేయడం కానీ, అర్హత మార్కులను తగ్గించడం కానీ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

MR CHAIRMAN : Now, I will take-up Question Hour.

EXCAVATION OF BAUXITE IN VISAKHAPATNAM

## విశాఖపట్టణంలో బాక్సైట్ త్రవ్వకం

LCQ No. 31 (6085)

Sri Chukka Ramaiah,
Sri M.V.S. Sarma
Dr.M.Geyanand, MLCs.,

Will the Minister for Mines and Geology be pleased to state:

a) Whether there is any agreement entered into the Government and Zindal Company on extraction of Bauxite in Manyam area of Visakhapatnam;

b) If so, the details of the agreement; and

c) Whether the Forest Department has given clearance for it?

HON'BLE MINISTER FOR MINES AND GEOLOGY: (SMT. GALLA ARUNA KUMARI)

a) The Government have entered into Memorandum of Understanding with Zindal South West Holding Limited for supply of Bauxite from Araku & Sapparla Group through Andhra Pradesh Mineral Development Corporation Limited. However, supply agreement was not yet entered into.

b) Does not arise.

c) No. Sir.

శ్రీ చుక్కా రామయ్య ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) : అధ్యక్షా, స్పీకర్‌గారు అరకువ్యాలీలో ఏర్పాటు చేసిన సభలో మీరు కూడా పాల్గొన్నారు. ట్రైబల్స్‌లో ఉండే ఆందోళనను కూడా మీరు చూసి ఉంటారని అనుకుంటున్నాము. దాని దృష్ట్యా ఇప్పటికైనా ఆ బాక్సైట్ వెలికితీతను విరమించుకునే అవకాశం ఉన్నదా లేదా అని ప్రభుత్వాన్ని నేను డైరెక్టుగా అడుగుతున్నాను. రెండవది, అనవసరంగా పోలీసులను ఉపయోగించి గ్రామ సభలలోపల తీర్మానాలు చేయించడం వల్ల సమస్యలు పరిష్కరించడానికి ఉపయోగపడుతుందా లేక ఉద్రేకపరచడానికి ఉపయోగపడుతుందా అని కూడా అడుగుతున్నాను. మూడవది, పర్యావరణం నుంచి మీకు ఏమైనా ఆజ్ఞలు వచ్చాయా? నాలుగవది, మీకు అటవీశాఖ లేకున్నా కానీ అక్కడ కార్యక్రమం ఆరంభమైనట్లు సమాచారం ఉన్నదా అని అడుగుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ( చంద్రగిరి ) : అధ్యక్షా, పర్యావరణ మంత్రిత్వ శాఖ నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ విశాఖపట్నంలో పర్యటించి బాక్సైట్ మైనింగ్ వలన

గిరిజనులు, వన్యప్రాణులు, పర్యావరణంపై పడే ప్రభావాన్ని అంచనా వేస్తున్నారు. వాళ్ళు ఇంకా నివేదికను సమర్పించలేదు. ఆ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన తరువాత వారి నుండి వచ్చే సమాచారాన్ని బట్టి దానిని ప్రారంభించడమో లేక మానుకోవడమో జరుగుతుంది. అదే విధంగా పోలీసులను పంపించి అక్కడ అంచనాలు వేస్తున్నారని గౌరవ సభ్యులు తెలియజేయడం జరిగింది. కానీ, అక్కడున్న గిరిజనులందరికీ సమగ్రంగా మంచి జరిగే విధానంలోనే ప్రభుత్వం ఆలోచిస్తోంది. నిజానికి రాజకీయం లేకుండా అక్కడ ఉన్నటువంటి గిరిజనులకు నష్టం జరగకుండా చూడాలని, నష్టం జరిగితే ప్రభుత్వం సమీక్షించాలని కూడా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏది ఏమైనా గానీ అక్కడ ఉన్నటువంటి గిరిజనులకు నష్టం జరిగే విధానంలో మటుకు ఈ ప్రభుత్వం ఏ పని చేయబోదని గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ ః రాష్ట్ర ప్రభుత్వం జులై 1, 2005న జిందాల్ సౌత్ వెస్ట్ హోల్డింగ్ కంపెనీతో ఒక యం.ఓ.యు కుదుర్చుకున్నది. ఈ రకమైన యం.ఓ.యు కుదుర్చుకోవడం సందర్భంగా, అది షెడ్యూల్డు ఏరియా 1/70 చట్టం అనేటటువంటి నేపథ్యంలో అది గవర్నర్‌గారి అధీనంలో ఉండేటటువంటి ప్రాంతం. అలాగే ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ అని ఒకటి ఉంది. ఈ ప్రభుత్వం ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్‌లో తీర్మానం చేసి ఆ తీర్మానానికి అనుగుణంగా అది గవర్నర్‌గారి ఆమోదం పొందిన తరువాత వాళ్ళు కదలాలి. ఒకవేళ గవర్నర్‌గారి ఆమోదం పొందారా? అటువంటి ఆమోదం పొందకుండానే చేశారా? ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ తీర్మానం జరిగిందా? జరిగితే అది ఎప్పుడు జరిగింది?

అలాగే ఇందులో Government is not a non-tribe అని సమతా కోర్టు జడ్జిమెంట్ సుప్రీంకోర్టు చెప్పింది. ఒక నాన్ ట్రైబ్‌గా ఉన్న ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీతో ట్రైబల్ ఏరియా ఒప్పందం చేయకూడదు. అందుకే ఈ యంఓయు మొత్తం అంతా కూడా పద్ధతులను, చట్టాలను ఉల్లంఘించి చేశారనే అభ్యంతరాన్ని మేము గతం నుంచే తెలియజేస్తున్నాము. పర్యావరణం అంశం మేడమ్ గారి మంత్రిత్వశాఖ పరిధిలోకి రాదు కాబట్టి నేను పర్యావరణం గురించి వారిని అడగడం లేదు. కానీ కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రి మా ప్రాంతం నుంచే ఉన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి కూడా మా ప్రాంతం నుంచే ఉన్నారు. విశాఖపట్నంలోని మన్యం ప్రాంతంలో గిరిజనుల జీవితాలతో ఆడుకోవడమనేది ప్రభుత్వం చేస్తున్నపుడు నాకు తెలిసీ ఆ మంత్రులిద్దరూ కూడా వ్యతిరేకించారు. అలాగే ఇక్కడ మైనింగ్ ఆపరేషన్ జరపడం వ్యతిరేకమని కేంద్ర గిరిజన మంత్రి, రాష్ట్ర గిరిజన మంత్రి ఇద్దరూ కూడా అభ్యంతరం తెలిపారు. ఏది ఏమైనా మొత్తం మంత్రులు వ్యతిరేకిస్తూ అక్కడ ఉన్న ఐటిడిఏలు, జిల్లా పరిషత్తులు ఏకగ్రీవంగా తీర్మానం జరిగి, గవర్నర్‌గారి ఆమోదం లేకుండా ఇంత అడ్డగోలుగా గతంలో కుదుర్చుకున్న

ఈ రకమైన యం.ఓ.యును రద్దు చేసే నిర్ణయాన్ని గౌరవ మంత్రిగారు ఇప్పుడైనా ప్రకటిస్తారా? అనేది స్పష్టంగా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సరఫరా ఉత్పన్నం కాలేదన్నారు కదా.

SRI M.V.S. SARMA: There is as MoU with Zindal Company Sir.

మిస్టర్ ఛైర్మన్ : అవగాహన అయ్యిందన్నారు.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : అవగాహన రద్దు పరచుకోవచ్చు కదా అవగాహన రద్దు చేస్తే గిరిజనులకు ఆందోళన ఉండదు కదా సార్.

శ్రీ చుక్కా రామయ్య : ప్రభుత్వానికి కావాలంటే యం.ఓ.యు కాపీ కూడా ఇస్తాం సార్.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, ఎ.పి.యం.డి.సి జిందాల్‌కు సప్లై ఇవ్వడం ఒప్పందం కాలేదు. ఈ సమతా జడ్జిమెంట్ ప్రకారం ఎ.పి.యం.డి.సికి మైనింగ్ లీజ్ ఇచ్చారు. జిందాల్‌తో ప్రభుత్వం యం.ఓ.యు చేసుకుంది. కానీ వారికి పర్యావరణ అనుమతులు ఇంకా రాలేదు.

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ : అధ్యక్షా, గవర్నర్‌గారి అనుమతి ఉందా లేదా చెప్పలేదు. టి.ఏ.సి తీర్మానం ఎప్పుడు చేశారో చెప్పలేదు.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : పద్దెనిమిది వేల కోట్ల టర్నోవర్ కలిగి, దాదాపు ఇరవై వేలమంది పనిచేస్తూ పారిశ్రామికంగా అనుభవం కలిగిన కంపెనీ అనే ఉద్దేశ్యంతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో రాష్ట్రంలో అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటుకు యం.ఓ.యు కుదుర్చుకోవాలనే నిర్ణయం మేరకు 1.7.2005న జిందాల్ సౌత్ వెస్ట్ హోల్డింగ్ లిమిటెడ్‌తో యం.ఓ.యు చేసుకోవడం జరిగింది. అయితే IBM తేది21.1.2008న మైనింగ్ ప్లాన్‌ను అప్రూవ్ చేసింది. ఎపియండిసి మైనింగ్ చేసి మెటీరియల్ సప్లై చేస్తుంది. ఎపియండిసి, జిందాల్ సౌత్ వెస్ట్ హోల్డింగ్ లిమిటెడ్‌తో బాక్సైట్ సప్లై అగ్రిమెంట్ చేసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం వారు ఎపియండిసికి అరకులో మూడు బ్లాకులలో 359 హెక్టార్ల మైనింగ్ లీజులను మంజూరు చేస్తూ అటవీ పర్యావరణ అనుమతులు పొందాలని నిబంధన విధించింది. ఈ లీజులలో దాదాపు 240 మిలియన్ టన్నుల బాక్సైట్ విలువలు ఉన్నాయని అంచనా వేయడం జరిగింది. అటవీ, పర్యావరణ అనుమతుల కేంద్ర మంత్రిత్వ శాఖ వద్ద పురోగతిలో ఉన్నాయి. ఈ ఒప్పందం ప్రకారం వార్షిక టర్నోవర్‌లో 0.5 శాతాన్ని స్థానిక గిరిజనుల అభివృ

ద్ధికి కేటాయించాలి. ఇది దాదాపు నలభై కోట్ల రూపాయలు ఉంటుంది. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని వాళ్ళు ముందుకు రావడం జరిగింది. గిరిజనులకు విద్య, వైద్య సౌకర్యాలు కూడా కల్పిస్తామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలను, వైద్యశాలలను ఏర్పాటు చేయడానికి ఒప్పందం రాయడం జరిగింది.

ఉ. 10.20

అధ్యక్షా, జిందాల్ కంపెనీ వారు 9,000 కోట్లు...

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా...

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన విధంగా సమగ్రంగా అన్ని వివరాలు చెపుతున్నాను. మీకు పాయింట్ బై పాయింట్ చెపితే నచ్చలేదు. అందుకనే మీకు మేము అన్నీ చెప్తాము.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, గవర్నరుగారి అనుమతి ఉందా, లేదా? టి.ఎ.సి.లో తీర్మానం చేశారా, లేదా అని అడిగినదానిని మీరు వదిలేసి, మాకు ఏదో చెపుతున్నారు. అది మాకు నచ్చలేదు అంటే, మాకు నచ్చవలసిన అవసరం లేదు. మేము అడిగిన ప్రశ్నకు సమాధానం ఉంటే చెప్పండి, లేకపోతే మాకు సమాధానం లేదనన్నా చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ : ట్రైబల్ కౌన్సిల్ తీర్మానంలో గవర్నరుగారి కన్‌సర్న్ ఉందా? అది రూల్స్ ప్రకారం ఉందా, లేదా.

(అంతరాయం)

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, ఈ మైనింగ్ ఇండస్ట్రీకి గవర్నరు గారి అనుమతి అవసరం లేదు. ఇండస్ట్రీ ఏర్పాటు అనుమతుల్లో రూల్స్ ప్రకారం ఉన్నాయి. ట్రైబల్ ఏరియాలో లేదు .

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : ఇది ఒరిస్సా రాష్ట్రం కాదు, ఆంధ్రప్రదేశ్. గిరిజన ప్రాంతం 1/70 చట్టం, 5th Schedule Area. ఇందులో గవర్నరుగారి అనుమతి ఉందా లేదా? లేదంటే, గవర్నరుగారి అధికారాల్ని ఈ సభ ప్రశ్నించినట్లవుతుంది. Governor is ultimate authority. It is a serious constitutional problem. The Minister by taking a stand that the Governor's permission is not necessary, they are creating a Constitutional problem. If they go on record, I have no objection. TAC resolution is a must. There is no TAC Resolution.

శ్రీ చుక్కా రామయ్య ః 1997 లో సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌ను మీకు కోడ్ చేయదలచుకున్నాను. ప్రైవేటు కంపెనీకి ఇవ్వకూడదన్న సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ మీ దృష్టికి వచ్చిందా అని అడుగుతున్నాను. అదేమాదిరిగా జిందాల్ అనే కంపెనీకి 1,50,000 టన్నుల అల్యూమినియంకు అవకాశం కల్పించారు. వీటన్నింటి మీద ట్రైబల్ కౌన్సిల్‌కు అధికారం ఉన్నదా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. ఆ అవసరం ఉంది కాబట్టి, ఆ యొక్క ఆజ్ఞను చూపించమని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః అధ్యక్షా, ట్రైబల్ ఏరియాలో ఏపిఎండిసికి మైనింగ్ లీజు ఇచ్చాము. దీనికి గవర్నరుగారి అనుమతి అవసరం లేదు. ట్రైబల్ ఏరియాకు అవతలగా ఇండస్ట్రీ ఉంది. అయినా గౌరవ సభ్యులు అడిగిన దానిని పరిశీలించి, మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

(సభ్యులు డా. గేయానంద్, శ్రీ ఎం.వి.ఎస్. శర్మ తదితరులచే అంతరాయం)

శ్రీ చుక్కా రామయ్య ః ట్రైబల్ కౌన్సిల్ పర్మిషన్ మీకు ఉన్నదా, లేదా అని మేము సూటిగా అడిగిన ప్రశ్నకు మంత్రిగారిని చెప్పమనండి.

MR. CHAIRMAN : Minister Garu we will have a discussion..

(అంతరాయం)

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, మంత్రిగారే అంటున్నారు, ట్రైబల్ అడ్వైజరీ కమిటీ అనుమతి లేకుండా ఎలా ఇస్తారని, అంతకంటే నేను ఏం చెప్పాలి. It is a schedule area. That is exactly the point.

మిస్టర్ ఛైర్మన్ ః ఈ ప్రాంతం షెడ్యూల్డ్ ఏరియాకు అవతల ఉన్నదంటున్నారు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః సార్, గవర్నరుగారి అనుమతి అవసరం లేదని మంత్రిగారు చెబుతున్నారు, కానీ దీనికి గవర్నరుగారి అనుమతి కూడా కావాలి. We are contesting that. The second is TAC is governed directly by the Governor. ప్రభుత్వం డైరెక్టుగా, ముఖ్యమంత్రి లేకపోతే క్యాబినెట్ నిర్ణయిస్తే సరిపోదు అధ్యక్షా. దీనికి గవర్నరుగారి ఆమోదం కావాలి. కాన్‌స్టిట్యూషన్ 5వ షెడ్యూల్ అంటేనే దాని తాలూకు సారాంశం అది. ఇదివరకు క్రిమినల్ ప్రొసీజరు కోడ్ దగ్గర వచ్చినప్పుడు కూడా ఇదే ప్రశ్న వచ్చింది. గవర్నరుగారి ఆమోదం లేకుండా ఓల్డ్ సిఆర్‌పిసి నుంచి న్యూ సిఆర్‌పిసికి మారడానికి లేదని. ప్రతి మార్పు గవర్నరుగారి ఆమోదం పొందాలి. అది గవర్నరుగారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉంది.

మిస్టర్ ఛైర్మన్ ః దీనికి గవర్నరుగారి కన్‌సర్న్ అవసరం లేదనీ, ట్రైబల్ ఏరియాకు బయట ఉన్నదనే విషయం మీద మీరు తర్వాత క్లారిఫై చేస్తారా? We will have a meeting separately.

Sri M.V.S. Sarma: No need of separate meeting. The House should know. Because, everybody is answerable.

MR. CHAIRMAN : I know that. We will have a meeting and then we will decide.

Sri M.V.S. Sarma: If the House is going to discuss this issue separately we accept it. అధ్యక్షా, ప్రత్యేక మీటింగ్ అక్కరలేదు మాకు. మేము అడిగిన ప్రశ్నకు మంత్రిగారి వద్ద సమాధానం ఉన్నదా, లేదా. లేకపోతే వారు ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నామని మంత్రిగారు ప్రకటిస్తే, we will be happy. అసలు మాకు చర్చే అక్కరలేదు. ఇందులో అన్నీ అవకతవకలున్నాయి. Let them give a fresh thinking to it.

మిస్టర్ ఛైర్మన్ ః ఎగ్జామిన్ చేసిన తరువాత సమాధానం చెపుతారు.

శ్రీమతి గల్లా అరుణకుమారి ః అధ్యక్షా, సభ్యులు అడిగినదాని ప్రకారం మళ్ళీ ఒకసారి సమీక్ష పెట్టి, రెవ్యూ చేస్తాము. అదేవిధంగా సెంట్రల్ యాక్ట్ సెక్షన్ 11 (5) ఎం.ఎం.డి.ఆర్. యాక్ట్ ప్రకారం లీజ్ ఇచ్చాము. ఇది వచ్చి 1/70 క్రింద కవర్ అవుతుంది. దీనికి గవర్నరు అనుమతి, ట్రైబల్ కౌన్సిల్ అనుమతి అవసరం లేదు.

శ్రీ చుక్కా రామయ్య ః అధ్యక్షా, ప్రభుత్వం వద్ద నుంచి మాకు స్పష్టమైన సమాధానం రావడం లేదు కాబట్టి, మేము వాకౌట్ చేసే పరిస్థితిని కల్పిస్తున్నారు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః స్పష్టమైన హామీ లేకుండా, అవకతవకలతో ఒప్పందం కుదుర్చుకొని గిరిజనుల హక్కులను కాలరాస్తూ, పునరాలోచన చేయడానికి కూడా ప్రభుత్వం నిరాకరిస్తున్నందుకు నిరసనగా ప్రొగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు సర్వశ్రీ చుక్కా రామయ్య, ఎం.వి.ఎస్. శర్మ, డా. గేయానంద్, పి.జె. చంద్రశేఖర రావు తదితరులు తమ స్థానాలలో లేచి నిలబడ్డారు.)

శ్రీమతి గల్లా అరుణకుమారి ః అధ్యక్షా, ఒక్క నిముషం, మేము పునరాలోచన చేయమని చెప్పడం లేదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అగ్రిమెంట్‌లోని మొత్తం ఒప్పందాలను పునః సమీక్ష చేస్తారా?

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః  పునః సమీక్ష చేస్తామని చెబుతున్నాము.  మీరు అస్సలు ఓపిక లేకుండా వెళ్ళిపోతున్నారు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః  ఎం.ఓ.యూను పునః సమీక్ష చేస్తారా?

శ్రీమతి గల్లా అరుణ  కుమారి ః  అధ్యక్షా, రెవ్యూ పెట్టి దానిని పరిశీలిస్తాము...

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ) ః  అధ్యక్షా, మంత్రిగారు ఇప్పుడే పునః సమీక్ష అన్నారు, ఇప్పుడే పరిశీలన అంటున్నారు... ఏదో ఒకటి చెప్పమనండి.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః  అధ్యక్షా, మంత్రిగారు మొత్తం ఎం.ఓ.యూను రెవ్యూ చేస్తామంటే, we will relent, లేదంటే వాకౌట్ చేస్తాము.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు  (అసెంబ్లీ) ః  అధ్యక్షా, గతంలో అరకులో జరిగిన సమావేశంలోఈ విషయం మీద చాలా చర్చించి అన్ని రాజకీయ పార్టీలు, ఎం.ఎల్.ఏ.లు దీనిని వ్యతిరేకించారు.   దీనిమీద ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పమనండి.

శ్రీమతి గల్లా అరుణకుమారి ః  అధ్యక్షా, దీని మీద సమీక్ష చేస్తామని చెప్పాము.  వీటిని తరువాత పరిశీలించి, పరిస్థితుల మీద రెవ్యూ చేస్తామని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN :  I am postponing it...  Next, Question No.2

## ప్రకాశం జిల్లా రామాయపట్నం వద్ద నౌకా నిర్మాణ కేంద్రంతో కూడిన  ఓడరేవును ఏర్పాటు చేయుట

ప్రశ్న నెం.5909(32)

శ్రీ జూపూడి ప్రభాకర రావు, ఎం.ఎల్.సి,

గౌరవనీయులైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రకాశం జిల్లాలోని రామాయపట్నం వద్ద ఒక ఓడరేవు-కం-షిప్‌యార్ ఏర్పాటు చేయడానికి కేంద్ర కమిటీ రాష్ట్రాన్ని సందర్శించిన విషయం వాస్తవమేనా

ఆ) రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఓడరేవు-కం-షిప్‌యార్ లను ఏర్పాటు చేసే ప్రతిపాదన
ఏదైనా వుందా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, సహజ వాయువు శాఖ మంత్రి (శ్రీ ఘంటా శ్రీనివాస రావు)

అ) అవునండీ.

ఆ, ఇ) అవునండీ. రెండవ భారీ ఓడరేవు లేదా కొత్త నౌక నిర్మాణ యార్డు లేదా ఒక ఉమ్మడి ప్రాజెక్టును నెలకొల్పడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ క్రింది మూడు ప్రాంతాలను ప్రతిపాదించింది ః

1. విశాఖపట్నం జిల్లాలోని నక్కపల్లి
2. ప్రకాశం జిల్లాలోని రామాయపట్నం
3. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని దుగ్గరాజపట్నం

మరో భారీ ఓడరేవు-కం-నౌకా నిర్మాణ కేంద్రాన్ని అభివృద్ధి చేసే ప్రతిపాదనను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటి పై మూడు ప్రాంతాలను సందర్శించింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అందవలసివున్నది.

శ్రీ జూపూడి ప్రభాకరరావు ( నామినేటెడ్ ) ః అధ్యక్షా, కేంద్ర నౌకాయాన సంస్థ ఇటీవల కాలంలో చెన్నై దగ్గర ఉన్న పోర్టు, విశాఖపట్నంలో ఉన్న పోర్టుతోబాటు మంత్రిగారు చెప్పిన విధంగా విశాఖ జిల్లాలోని నక్కపల్లి, ప్రకాశం జిల్లాలోని రామాయపట్నం, నెల్లూరు జిల్లాలోని దుగ్గరాజపట్నం. Here my interest is regarding Ra mayapatnam, Prakasam District. మనం ఇక్కడ ఒక పోర్టుకు సంబంధించి ప్రపోజల్ పెట్టాలన్నా దాదాపు ఐదు వేల ఎకరాల స్థలం ఆ ప్రాంతంలో అవసరం ఉంటుంది. అయితే, వచ్చిన ఎక్స్‌పర్ట్స్ కమిటీ సర్వే చేసినట్లుగా గౌరవ మంత్రిగారు ఆయన సమాధానంలో చెబుతున్నారు. We are waiting for the Central Government decision అన్నారు. దాదాపు ఈ సర్వే చేసి ఎంతకాలం అయింది. గతంలో ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రి రోశయ్యగారు ప్రధానమంత్రికి వ్రాసినటువంటి ఒక లేఖ. ఆ లేఖ నుంచి నౌకాయాన మంత్రికి వచ్చిన సమాధానం. వీటికి సంబంధించిన సమాచారం మంత్రిగారి దగ్గర ఉన్నాయా? ప్రకాశం జిల్లాలోని రామాయపట్నంలో ఈ పోర్టు రావడం వలన సుమారు 4, 5 వేల మందికి నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

Mr. Chairman: It appears you have converted it into a short discussion without permission...come with a supplementary.

*ఉ.10.30*

శ్రీ జూపూడి ప్రభాకర రావు: అధ్యక్షా! ప్రధాన మంత్రిగారి దగ్గర నుంచి వచ్చినటువంటి సమాధానం మీ దగ్గరకు వచ్చిందా లేదా? దీనిమీద కొంచెం వివరణ కావాలని మీ ద్వారా కోరుతున్నాము.

శ్రీ ఘంటా శ్రీనివాసరావు ( అనకాపల్లి ): అధ్యక్షా! గౌరవ సభ్యులు అడిగినట్లు ఈ మూడు ప్రాంతాలలో కూడా డిశంబరు 7, 2011 న నక్కపల్లి, జనవరి 6, 2012 న నెల్లూరు జిల్లా దుగ్గరాజ పట్నం, జనవరి 7, 2012 రామాయపట్నం ప్రాంతాలను కేంద్ర కమిటీ సందర్శించింది. కమిటీ రిపోర్టు ఇచ్చిన తరువాత ఏ ప్రాంతం స్యూటబుల్‌గా ఉంది, ల్యాండు, సీ వాటర్ డెప్త్, ఎన్విరాన్‌మెంటల్ ఇష్యూస్ ఇవన్నీ చూచి దానికి సంబంధించిన రిపోర్టు ఇచ్చిన తరువాత నక్కపల్లి, రామాయపట్నం, దుగ్గ రాజపట్నం ఎక్కడ అయినా సరే, కావలసిన సపోర్టు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: వాళ్ళు ఇచ్చిన రిపోర్టు మీ దగ్గరకు ఏమైనా వచ్చిందా, మీరు ఏ రకంగా పర్స్యూ చేస్తారు. గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారు దీని పైన చాలా శ్రద్ధ చూపించి లెటరు రాయడం జరిగింది. దీనికి సంబంధించి ఏమైనా ఇన్ఫర్మేషన్ ఉందా. పేపర్లలో వచ్చిందే మంత్రిగారు దగ్గర నుంచి వస్తే పెద్ద ఉపయోగం ఏమీ లేదు. I need some further information whatever your Department is having.

శ్రీ ఘంటా శ్రీనివాసరావు: రిపోర్టు ఇంకా రాలేదు అధ్యక్షా, ఒక నెలలో వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము.

శ్రీ బి. మోహన్ రెడ్డి: కొత్త ఓడ రేవు పెడితే ఎన్ని కోట్లు ఖర్చు వస్తుంది?

MR. CHAIRMAN: We will go for a seminar on that.

శ్రీ ఘంటా శ్రీనివాసరావు: దాదాపు ఐదువేల కోట్ల రూపాయలు ఇన్వెస్టిమెంట్ అవుతుంది అధ్యక్షా. ఖచ్చితంగా రావడం కోసం అందరం ప్రయత్నం చేద్దాం.

MR CHAIRMAN: Next question. Question No.3, Mr. K.V.V. Satyanarayana Raju garu, please put your question.

## ఇ – వ్యర్థాల తొలగింపు

ప్రశ్న నెం.5969(33)

సర్వశ్రీ
కె.వి.వి.సత్యనారాయణ రాజు,
కె.ఆర్.ఆమోస్.

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

ఎ. ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ సాధనాల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తున్న విషయం వాస్తవమేనా ;

బి. ఇ–వేస్ట్‌ను తొలగించడానికి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల వివరాలు ఏమిటి; రాష్ట్రంలో లభ్యంగా వున్న రీసైకిలింగ్ యూనిట్ల సంఖ్య ఎంత;

సమాధానం

**గౌరవనీయ అడవులు, పర్యావరణ శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి**
**(శ్రీ శత్రుచర్ల విజయరామరాజు)**

ఎ. లేదండీ.

తీసివేసిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాలను చెక్కు చెదరకుండా, భద్రంగా నిలవచేసినంత వరకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడవు.

బి. ప్రస్తుతం, 2008 ప్రమాదకర వ్యర్థ పదార్థ (నిర్వహణ, రవాణా, ట్రాన్స్ బౌండరీ రవాణా) నియమావళి ప్రకారం ఇ-వేస్ట్ తొలగింపును పాటించడమయింది.

కేంద్ర కాలుష్య నియంత్రణ మండలిని మార్గదర్శకాలు ఇ-వేస్ట్ ఉత్పత్తిదారులకు, సేకరణదారులకు, రవాణాదారులకు, డిస్మాంట్లర్స్, రీ-సైకిల్‌దారులకు ఇతర స్టేక్‌హోల్డర్లకు వర్తిస్తాయి.

ఇటీవల, కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ 2011, ఇ-వేస్ట్ (నిర్వహణ, రవాణా) నియమావళిని రూపొందించింది. ఈ నియమావళి 1-5-2012 తేదీ నుండి అమలులోకి వస్తుంది. ఈ నియమావళిని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ బల్క్ ఉత్పత్తిదారులు, వినియోగదారులు, సేకరణ కేంద్రాలు, ఇ-వేస్ట్ డిస్మాంట్లర్లు, రీ-సైకిల్‌దారులకు వర్తిస్తుంది. ఈ నియమావళి ఉత్పత్తిదారులపై బాధ్యతను పెంచడానికి ఉద్దేశించినది, సేకరణ కేంద్రాలకు డిస్మాంట్లర్లు, రీ-సైకిల్‌దారులకు, తొలగింపు సౌకర్యాలకు రిజిస్ట్రేషను తప్పనిసరి చేయడమయింది. సదరు కార్యకలాపాల నిమిత్తం రిజిస్ట్రేషన్లు జారీ చేయడానికి కాలుష్య నియంత్రణ మండలికి అధికారం ఇవ్వడమయింది. రీ-సైక్లింగ్ జారీ చేయడానికి కాలుష్య నియంత్రణ మండలికి అధికారం ఇవ్వడమయింది. రీ-సైక్లింగ్ ప్రక్రియలో ఉత్పత్తి అయిన, ప్రమాదకరమైన ఇ-వేస్ట్‌ను ట్రీట్‌మెంట్ స్టోరేజ్ డిస్పోజల్ ఫెసిలిటీ (టిఎస్‌డిఎఫ్) ద్వారా తొలగించడమవుతుంది. మార్గదర్శకాల ముఖ్యాంశాలను ఇందువెంట జతపరచడమయింది.

ప్రస్తుతం రాష్ట్రంలో రెండు ఇ-వేస్ట్ రీ-సైక్లింగ్ సదుపాయాలున్నాయి.

**అనుబంధం**

**ఇ-వేస్ట్‌ను పర్యావరణ పరంగా సురక్షితమైనదిగా నిర్వహించడానికి సంబంధించిన మార్గదర్శకాల ముఖ్యాంశాలు.**

- ఇ-వేస్ట్‌ల ఉత్పత్తి స్థానాలు గుర్తించడానికి మరియు వాటిని పర్యావరణానికి హాని కలగకుండా నిర్వహణ చేయడానికి తగిన సూచనలు ఇచ్చినారు. ఇవి ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేసే వారు మరియు వ్యర్థాల సేకరణ మరియు రవాణా, విడగొట్టుట మరియు రీ-సైక్లింగ్ చేసేవారు దీనిలో భాగస్వాములుగా గుర్తించటం జరిగింది.

- ఇ-వేస్ట్‌లను విడగొట్టుట మరియు రీ-సైక్లింగే చేయు సంస్థల కోసం తగిన సూచనలను చేసినారు.

- ఇ-వేస్ట్ పర్యావరణానికి హానిజరగకుండా ఉండడానికి శుద్ధిచేయుటకు మూడు స్థాయిలలో శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఏ స్థాయిలో ఎటువంటి ప్రభావం పర్యావరణం పై ఉంటుందనే దానిపై సూచనలు చేసారు.

  - మొదటి స్థాయి శుద్ధి: మాలిన్యాన్ని తొలగించడం / విడి భాగాలు విడగొట్టడం/ వేరుచేయడం.
  - రెండవ స్థాయి శుద్ధి: పగలగొట్టడం/ కత్తిరించడం / ప్రత్యేక శుద్ధి విధానాలైన ఎలక్ట్రో మాగ్నెటిక్‌గా వేరు చేయడం, సాంద్రత ఆధారంగా వేరు చేయడం మొదలైనవి.
  - మూడవ స్థాయి శుద్ధి: ఇనుము ఇతర లోహాలు, ప్లాస్టిక్, విలువైన ఇతర వస్తువుల రికవరీ.

- సమగ్రమైన ఇ-వేస్ట్‌ను రీ-సైక్లింగ్ మరియు శుద్ధి విధానాల ఏర్పాటుకు మార్గదర్శకాలను చర్చించడం జరిగింది.

- పెంచిన ఉత్పత్తిదారుల బాధ్యతను శాసన రూపకల్పనలో చేర్చడం కోసం సిఫార్సు చేయడమయింది. ఆ విధంగా ఉత్పత్తిదారుల బాధ్యతను ఉత్పత్తి జీవిత చక్రంలోని వినియోగదారు అనంతర దశ వరకు పెంచడమయింది.

- ఇప్పటివరకు, ఇ-వేస్ట్ నిర్వహణపై ప్రత్యేకమైన చట్టం ఏదీ లేదు. భారత ప్రభుత్వం ఇ-వేస్ట్ ల (నిర్వహణ మరియు అదుపు) నియమాలు, 2011ను 12.05.2011 న ప్రకటించింది.

ఈ నియమాలలోని కొన్ని ముఖ్యమైన అంశాలు ఈ క్రింద పేర్కొనబడినవి:

- ఇ-వేస్ట్ (నిర్వహణ మరియు వ్యవహార నియమాలు, 2011 పర్యావరణ చట్టం 1986 క్రింద జారీ చేయడం జరిగింది.

- ఈ చట్టం 01.05.2012 నుండి అమలులోకి వస్తుంది.

- ఈ చట్టం పరిధిలోనికి వచ్చే ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాల నుంచి ఉత్పత్తయ్యే వేస్ట్‌ను రెండు రకాలుగా నిర్వహించారు.

    1. సమాచార, సాంకేతిక మరియు కమ్యూనికేషన్ పరికరములు
    2. టెలివిజన్, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషిన్ మరియు ఎయిర్ కండీషనర్ మొదలైన గృహోపకరణ ఎలక్ట్రానిక్ వస్తువులు.

- భాగస్వాములు అయినటువంటి పరికరాల ఉత్పత్తిదారులు, సేకరణదారులు, విడగొట్టేవారు మరియు రీ-సైక్లర్ల బాధ్యత ఎంతవరకు ఉందో నిర్వచించబడినది.

- పెంచిన ఉత్పత్తిదారుల బాధ్యత క్రింద (ఇపిఆర్) ఉత్పత్తిదారుల బాధ్యతలను సూచించడమయింది. రీసైక్లింగ్ సదుపాయాల కల్పనకు ఉత్పత్తిదారు ఇ-వేస్ట్ సేకరణ, క్రమబద్ధీకరణ జరిగేటట్లు చూడాలి.

- ఇ-వేస్ట్ సేకరణ, విడగొట్టుట మరియు రీ-సైక్లింగ్ కోసం ఏర్పాటు చేసే సదుపాయాలు కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో నమోదు చేసుకోవలెను. ఈ నమోదు ప్రక్రియ సవివరముగా నిర్వచించబడినది.

- ఇ-వేస్ట్‌ను ఎవరూ 180 రోజుల కంటే ఎక్కువ రోజులు నిల్వచేయకూడదు మరియు దీ ని భాగస్వామ్యులందరూ ఇ-వేస్ట్ నిల్వ మరియు లావాదేవీల వివరాలు క్రమం తప్పకుండా నమోదు చేయవలసి ఉంటుంది.
- ఈ ఏజన్సీలు కాలుష్య నియంత్రణ మండలికి తమ వార్షిక నివేదికలను సమర్పించాలి. ఆ మేరకు వారు తమ వార్షిక నివేదికలను సమర్పించాలి. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తమ వార్షిక నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలి.

- ఇ-వేస్ట్ అంతర్ రాష్ట్ర రవాణా పద్ధతిని నిర్వచించడం జరిగింది.

శ్రీ కెవివి సత్యనారాయణరాజు ( తూర్పు, పశ్చిమ గోదావరి ) : అధ్యక్షా! సెంట్రల్ పొల్యూషన్ బోర్డు అలాగే ఫారెస్ట్ & ఎన్విరాన్‌మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్ లైన్స్ ప్రకారం మే 1, 2012 నుంచి చట్టం వచ్చింది. ఇదివరకు ఎలక్ట్రానిక్స్ సంబంధించి ఎనాక్ట్‌మెంట్ ఏమీ లేదు. అతి తొందరలో ఈ

విషయమై అవేర్‌నెస్ ప్రోగ్రాములను రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా మునిసిపాలిటీలు కార్పొరేషన్‌ల పరిధిలో చేపట్టాలని చెప్పి ఒక సూచన మీద్వారా ప్రభుత్వానికి చేస్తున్నాము. రాష్ట్రంలో ఇప్పటికే రెండు రీ-సైక్లింగ్ యూనిట్లు ఉన్నాయని చెప్పారు. మిగతా ప్రాంతాలలో కూడా ఈ రీ-సైక్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేయవలసినదిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్.అమోస్ ( అసెంబ్లీ ): అధ్యక్షా! మంత్రిగారు జవాబులో చెప్పారు, according to Forest & Environment Rules and Management, ఈ collection is mandatory అన్నారు. Rules envisage extended responsibility on producers. Registration is mandatory for Collection Centres, Dismantlers and Recyclers and Disposal facilities వీటన్నిటినీ చేయడానికి సూపర్ వైజరీ సిస్టం ఉండాలికదా అధ్యక్షా, ఈ సూపర్ వైజరీ సిస్టం ఎన్ని జిల్లాలలో, ఎన్ని మునిసిపాలిటీలలో మీరు ఎన్ఫోర్స్ చేస్తున్నారు. మంత్రిగారు సమాధానం లో if they are safely kept no hazardous effect can be anticipated అంటున్నారు. ఆలా అన్నప్పుడు సేఫ్టీ ఉన్నదా లేదా కూడా సూపర్‌వైజ్ చేయాల్సిన అవసరం ఉంది కాబట్టి దీనికి ప్రాపర్ సూపర్ వైజరీ మెకానిజం కూడా క్రియేట్ చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు ( పాతపట్నం ): అధ్యక్షా! గౌరవ సభ్యులు శ్రీ కెవివి సత్యనారాయణరాజు గారు, శ్రీ ఆమోస్ గారు చెప్పినట్లు 2008 వ సంవత్సరంలో రూపొందించిన చట్టము ప్రకారం ఇ-వేస్టుకు సంబంధించి నిర్ణయం తీసుకోబడింది. రాను రాను ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ గూడ్స్ యొక్క వినియోగం విపరీతంగా పెరగడం వల్ల ఇ-వేస్ట్ తొలగించకుండా ఉంటే పర్యావరణానికి విఘాతం తలపడి మన ఆరోగ్యానికి హాని కలుగుతుందనే ఉద్దేశ్యంతో 2011 వ సంవత్సరంలో దీనిని ఎనాక్ట్ చేస్తూ 2012 మే 1వ తారీఖు నుండి ఆచరణ లోకి తీసుకురావడం జరుగుతుంది. ఎవరైతే ప్రొడ్యూసరు ఉంటారో ఆ ప్రొడ్యూసరే కాలం చెల్లినటువంటి పరికరాలని వెనక్కి తీసుకోవలసి ఉంటుంది. అలా చేయకపోతే we will punish the producer also. దీనికి సంబంధించి మిషనరీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారు మానిటరింగ్ చేస్తారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రెండు రీ-సైక్లింగ్ యూనిట్లు ఉన్నాయి. ముందు ముందు వీటిని విపరీతంగా పెంచే ఆలోచన చేస్తున్నాము. ముఖ్యంగా హైదరాబాదులో చాలా అవసరం ఉంది, విశాఖపట్నం, విజయవాడలో కూడా సేవా కేంద్రాలు పెడతామని సభకు మనవి చేస్తున్నాను.

## ESTABLISHMENT OF COMPUTOR CENTRES BY URDU ACADEMY

Question No.6250 (34)

Sri Peer Shabbir Ahmed, MLC.

Will the Minister for Minorities Welfare be pleased to state:

a. Whether it is a fact that the A.P. Urdu Academy is running its Computer Centres in the State for Welfare for Minorities;

b. if so, the details of number of Centres in the State; and

c. the students benefited?

**ANSWER**

**SRI SYED MOHAMMAD AHAMADULLAH,**
**MINISTER FOR MINORITIES WELFARE, WAKF AND URDU ACADEMY**

a. Yes, Sir.

b. 82 Computer Training Centres are functioning in the State.

c. 7,800 Students per year are benefited.

(Assembly)

جناب الطاف حیدر رضوی (Sri Altaf Hyder Razvi): منسٹر صاحب! ذرا آپ اردو میں بولیں تو ہم کو بھی سمجھ میں آسکتا ہے۔

جناب سید محمد احمد اللہ (Sri Syed Md.Ahmedullah): A سوال کا جواب: Yes
B سوال کا جواب: 82 کمپیوٹر سنٹرس کام کر رہے ہیں۔
C سوال کا جواب: ہر سال 7800 امیدوار فائدہ اٹھا رہے ہیں۔

جناب پیر شبیر احمد (Sri Peer Shabbir Ahmed): چیرمین صاحب! منسٹر صاحب نے کہا کہ 82 کمپیوٹر سنٹرس کام کر رہے ہیں۔ اس میں کتنے کام کر رہے ہیں؟ منسٹر صاحب بتا رہے ہیں کہ 7800 امیدوار ہیں، جبکہ حقیقت میں دیکھا جائے تو جملہ 2000 طلبہ بھی نہیں پڑھ رہے ہیں۔ میں پرسوں رائے چوٹی گیا تھا، وہاں پر صرف آٹھ طلبہ ہیں۔ جب ان سے پوچھا گیا تو وہ بتا رہے تھے کہ وہاں پر اساتذہ نہیں ہیں۔ اسی طرح اننت پور میں اساتذہ نہیں ہیں، جبکہ ہماری ریاستی حکومت اس کے لئے کروڑہا روپے دے رہی ہے۔ اس طرح سے کمپیوٹر سنٹرس برائے نام چل رہے ہیں۔ سب مل کر جا کر دیکھنا چاہئے کہ وہ سنٹرس چل بھی رہے ہیں یا نہیں۔

جناب چیرمین (Mr. Chairman): شبیر صاحب! آپ کے پاس زیادہ information ہے۔ آپ نے supplementary نہیں پوچھا، اس لئے ہاؤز کو صرف information دیا جا رہا ہے۔

جناب پیر شبیر احمد (Sri Peer Shabbir Ahmed): صاحب! منسٹر صاحب 82 کمپیوٹر سنٹرس کے بارے میں کہہ رہے ہیں۔ میں جاننا چاہتا ہوں کہ وہ کہاں واقع ہیں، ان کی تفصیلات بتانا چاہئے۔

جناب سید محمد احمد اللہ (Sri Syed Md.Ahmedullah): چیرمین صاحب! میں آپ کے ذریعہ معزز ممبر کو درکار تفصیلات فراہم کر رہا ہوں۔ 82 کمپیوٹر سنٹرس کام کر رہے ہیں۔ ہر گھنٹے میں 60 طلبہ کو تعلیم دی جاتی ہے۔ کبھی دس طلبہ میں سے سات موجود رہتے ہیں اور تین غیر حاضر رہتے ہیں۔ اگر چیکنگ کرنا ہو تو ہم اس کے لئے تیار ہیں۔ رائے چوٹی میں تو کمپیوٹر سنٹر کام کر رہا ہے۔ ہر مقام پر 50, 60, 70 طلبہ پڑھ رہے ہیں۔ ہمارے پاس ٹریننگ لے کر طلبہ دوسرے ممالک کو بھی جا رہے ہیں۔ چیرمین صاحب! میں آپ کے ذریعہ متعلقہ تفصیلات ہمارے معزز ممبر کو بھیج رہا ہوں۔ اگر ان میں کچھ خامیاں ہوں تو ان کو دور کیا جائے گا۔

10.40am

**(Q.NO. 34 CONTD....)**

**URDU (PEER SHABBIR), CHAIRMAN, PEER, MINISTER.**
**Every hour, about 10 people are being taught in the Centre.**

جناب امین الحسن جعفری (Sri Ameenul Hasan Jafri): صاحب! یہ جو کمپیوٹر سنٹرس چلائے جا رہے ہیں، ان میں تین قسم کی خامیاں ہیں۔ ایک خامی یہ ہے کہ Timings اس کے inconvenient ہیں، اس لئے کہ اسکولوں اور کالجوں کے اوقات میں یہ سنٹرس چلائے جا رہے ہیں، جس کی وجہ سے طلبہ نہیں آ سک رہے ہیں۔ دوسری وجہ یہ ہے کہ ان سنٹرس میں جو کورسس رکھے گئے ہیں، وہ 15 سال پرانے اور out-dated ہیں، جن کو سیکھنے سے طلبہ کو مارکٹ میں کوئی job ملنے والا نہیں ہے۔ ان سنٹرس میں آپ faculty کو ماہانہ صرف چار ہزار روپئے ہی دے رہے ہیں۔ آج کل outsourcing employees کو بھی G.O.No.3 کے حساب سے گیارہ ہزار روپئے ماہانہ دئے جا رہے، جبکہ یہاں پر regular employees کو صرف چار ہزار روپئے دئے جا رہا ہیں، تو اس کے لئے کون آ کر پڑھانے تیار ہوگا؟ ان تین خامیوں کو آپ کیسے دور کریں گے، آپ کو بتانا ہوگا۔

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, రాయచోటి ప్రాంతానికి నేను వెళ్లాను, అక్కడా ఆరు వందల మంది విద్యార్థులు ఉన్నారు, అందరూ కూడా ఉర్దూ మీడియంలోనే చదువుతున్నారు. ఆ రోజు గౌరవనీయులైన రఘువీరా రెడ్డి మంత్రిగారు అక్కడే ఉన్నారు, నేను వారికి అక్కడి పరిస్థితులన్నీ వివరించాను, దానికి వారు పరిశీలిస్తామని తెలియజేశారు.

جناب سید محمد احمد اللہ (Sri Syed Md.Ahmedullah): صاحب! ہمارے جعفری صاحب اور ہمارے رامیا صاحب نے اچھی بات کہی۔ جعفری صاحب نے timings تبدیل کرنے کے بارے میں کہا۔ اس کے لئے متعلقہ فائل already circulation میں ہے۔ بہت جلد ہم اوقات کو تبدیل کریں گے تا کہ اسکول اور کالج کے طلبہ کے اوقات سے وہ clash نہ ہوں۔ جعفری صاحب نے faculty کی تنخواہ بڑھانے کے بارے میں بھی کہا۔ بجٹ آنے کے بعد ضرور ان کی تنخواہ کو -/Rs.4,500 سے بڑھا دیا جائے گا۔ نئے کورسس مولانا آزاد یونورسٹی سے منگائے جا رہے ہیں، جن کو جلد سے جلد introduce کیا جائے گا۔ اس کے علاوہ بھی اگر کچھ خامیاں ہوں، تو ان کو ضرور دور کیا جائے گا۔

LCQ No. 35 (6050) SRI JALLI WILSON, MLC

SRI P.J. CHANDRASEKHARA RAO, MLC

Will the Chief Minister be pleased to state:

a) the quantum of power required for commercial purpose in the State at present;

b) the quantum of power being produced in the State and being purchased from other States therein; and

c) whether there is any proposal to make it mandatory that the private power producers shall sell their power to other states, only after meeting the needs of the State?

MINISTER FOR INFORMATION TECHNOLOGY & COMMUNICATION (SRI PONNALA LAKSHMAIAH) – DEPUTIZING FOR THE CHIEF MINISTER:

a) The total energy required in the State is 85085 MU including 8172 MU for commercial purposes for the financial year 2011-12 as per the Tariff Order.

b) The quantum of energy produced in the State for the Financial Year 2011-12 upto December 2011 is 62,125 MU (including for commercial purpose) and the energy purchased from other States is 2819.71 MU for the Financial Year 2011-12 upto December 2011.

c) No sir.

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, మన రాష్ట్రంలో విద్యుత్‌కు సంబంధించి కమర్షియల్ కన్జమ్షన్ గాని, ఇండస్ట్రియల్, డొమెస్టిక్ కన్జమ్షన్ గాని ఆశాజనకంగా లేనటువంటి నేపథ్యంలో గౌరవ మంత్రిగారు ఇచ్చినటువంటి సమాధానం ప్రజలకు ఊరట కలిగించేదిగా లేకపోగా ఇంకా ఆందోళన కలిగించేదిగా ఉన్నదని చెప్పడానికి విచారిస్తున్నాను. మంత్రిగారు ఇచ్చిన సమాధానం ప్రకారం దాదాపు నాలుగు వేల మిలియన్ యూనిట్ల యొక్క అవసరం డిమాండు మేరకే ఉన్నదని తెలియపయపరుస్తున్నాను. మన రాష్ట్రంలో తీర ప్రాంతాలలోనూ బొగ్గు దొరికేటటువంటి ప్రాంతంలోనూ అనేక థర్మల్ పవర్ ప్రాజెక్టులను పెట్టి రాష్ట్ర అవసరాలకు, మన ప్రజల అవసరాలకి వి మన రాష్ట్ర అవసరాలకు సరిపడినటువంటి విద్యుత్తును ఇచ్చిన తరువాత, ఇతర రాష్ట్రాలకు అమ్ముకొనేటువంటి ఏర్పాటు గురించి ప్రభుత్వం ప్రైవేటు విద్యుత్ ఉత్పత్తిదారులతోటి ఒక అవగాహనకు వచ్చేటువంటి అవకాశం ఉన్నప్పుడు మాత్రమే మన రాష్ట్ర ప్రయోజనాలు కాపాడబడతాయి. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో అటువంటిది ఏమీ లేదని చెప్పారు. వారు మర్చెంటు, ఎలక్ట్రిసిటి ప్రొడక్షన్ అగ్రిమెంటు చేసినదాని ఫలితంగా ఈ దౌర్భాగ్యం ఏర్పడుతున్న పరిస్థితిలో ప్రభుత్వం తన యొక్క పాలసీని మార్చుకొని ప్రజల యొక్క అవసరాలకి, రాష్ట్రం యొక్క అవసరాలకి ప్రాధాన్యతనివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వి.ఎస్. శర్మ : అధ్యక్షా, మన ఏపి జెన్‌కో రాబోయే పది సంవత్సరాలలో విద్యుదుత్పత్తి చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్న పరిమాణం ఎంతో తె లియజేయాలని కోరుతున్నాను. ఇప్పుడు

నడుస్తున్న విద్యుత్ కేంద్రాలలో  పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ల ప్రకారం ఎంత విద్యుదుత్పత్తి చేయాలని నిర్ణయించారో అంత ఉత్పత్తి చేయని పవర్ ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయి?  ఒకవేళ చేయని పక్షంలో వాటి మీద తీసుకున్న చర్యలేమిటో తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ జల్లి విల్సన్ :  అధ్యక్షా, మన ప్రయోజనాల కొరకు కొన్ని ప్రైవేటు విద్యుత్ సంస్థలు, విద్యుత్‌ను సరఫరా చేయకుండానే రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని వేల కోట్ల రూపాయల సొమ్మును చెల్లించాలని డిమాండ్ చేసినటువంటి సంస్థలేమైనా ఉన్నాయా? ఆ సంస్థలేమైనా ఉంటే సభముందు తెలియజేయాలని కోరుతున్నాను.  అటువంటి చెల్లుబాటు కాని సంస్థలు ఏమీ లేవని  ఎలక్ట్రిసిటీ  రెగ్యులేటరీ కమీషన్ ఏమైనా తీర్పునిచ్చిందా?  అలాంటి సంస్థ  మీ దృష్టిలో ఏదైనా ఉందా?  మీకు తెలియదంటే ఆ సంస్థ  పేరు మేము చెబుతాము ఇంకా అలాంటివి ఏమైనా ఉన్నా కూడా తెలియజేస్తాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు:   అధ్యక్షా, అవసరానికి, ఉత్పత్తికి చాలా తేడా ఉంది, మన అవసరం 85 వేల 85 మిలియన్ యూనిట్లయితే అరవై రెండు వేల నూట ఇరవై అయిదు వేల మిలియన్ యూనిట్స్ మాత్రమే ఉత్పత్తి అవుతుంది.  అలాగే మిగిలిన ఉత్పత్తి కాని యూనిట్స్‌కి,  ఏ రేటు ద్వారా కొనుగోలు చేస్తున్నారు?   మనము ఉత్పత్తి చేస్తే ఏ రేటుకు ఉత్పత్తి చేయవచ్చు?  దీని వ్యత్యాసం తెలియజేయాలని కోరుతున్నాను.   మన అవసరానికి అణుగుణంగా క్రొత్త ప్రాజెక్టులకు ఎన్నింటికి అనుమతించారు?   ఆ విధంగా అనుమంచినటువంటి ప్రాజెక్టులు పని చేస్తున్నాయా ? లేదా?   వాటితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారంగా మన రాష్ట్ర  అవసరాలకు తగ్గట్లు ఇవ్వాలా లేక  ఇష్టం వచ్చినట్లు ఎక్స్‌పోర్టు చేసుకోవచ్చా?

10.50am.

అదే విధంగా  ఒక విషయమేమంటే –  మన అవసరానికి అనుగుణంగా  కొత్త ప్రాజెక్టులకు ఎన్నింటికి అనుమతి ఇచ్చారు?   అనుమతి పొందిన ప్రాజెక్టులు పని చేస్తున్నాయా లేదా?   వాటితో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు మన అవసరాలకు సరిపోను, మనకు ఇచ్చిన తర్వాత ఎక్స్‌పోర్టు చేయాలా లేక  వారికిష్టమొచ్చినట్లు అమ్ముకునే అవకాశం ఈ ప్రభుత్వం ఏమైనా వారికిచ్చిందా?   దీనికి సంబంధించిన వివరాలు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డి  ( మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) ః అధ్యక్షా,  ఇప్పుడు కరెంటు కొరత చాలా వుంది.  ఇది ఫిబ్రవరి నెల, వేసవి కాలం వస్తోంది.  కొన్ని ప్రైవేటు కంపెనీలు ఇక్కడ విద్యుత్‌ను ఉత్పత్తి చేసి  మన రాష్ట్ర అవసరాలు తీరకుండానే ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటున్నట్లుగా తెలుస్తోంది.   దాన్ని నివారించడానికి ఏవైనా చర్యలు తీసుకోవడానికి అవకాశం వుందా అని అడిగితే మంత్రిగారు ‘C’ కి సమాధానం చెబుతూ లేదన్నారు.  తప్పకుండా మనకు ఇవ్వవలసిందే అని ప్రైవేటు

ఉత్పత్తిదారులకు కండిషన్స్ పెట్టే అవకాశం ప్రభుత్వానికి వుందా లేదా ఖచ్చితంగా చెప్పాలని కోరుతున్నాను. ఆవిధంగా లేకపోతే కండిషన్లు పెట్టి మన రాష్ట్ర అవసరాలు తీర్చేలా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? చెప్పాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

(ఈ దశలో సభ్యులు శ్రీ పి. జె.చంద్రశేఖర్ రావు లేచి ఉప ప్రశ్న అడగడానికి ప్రయత్నించారు.)

మిస్టర్ ఛైర్మన్ః మీరు ఎన్ని సార్లు క్వశ్చన్ వేస్తారు? మీరు అడిగారు, అడిగిన తర్వాత నేను ఎలౌ చేశాను. మళ్లీ లేచి అడగడానికి ప్రయత్నం చేస్తున్నారు, what is this? Are you following the procedure? మీరు అడిగిన తర్వాత సప్లిమెంటరీ క్వశ్చన్స్ అడగడానికి విల్సన్‌గారికి, సీతారాములు గారికి, మోహన్‌రెడ్డిగారికి అవకాశం ఇచ్చాను. Without expecting answer from the Minister, you are again trying to raise another question. ఒక పద్ధతంటూ ఉంది చంద్రశేఖర్ గారూ. మీకు ఎక్కువగా బాధ్యత వుంది, discipline ఉండాలి. How may questions you want to load?

(ఈ సందర్భంగా సభలో ఉన్న కొంత మంది సభ్యులు – సార్, మంత్రిగారు సమాధాన ం చెప్పేలోగా కరెంటు పోయేటట్లుందని వ్యాఖ్యానించారు.)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ( జనగాం )ః సార్, ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందేమోనని నిన్ననే అధికారులతో మరీమరీ చెప్పాను కరెంటుపోతే పరువు పోతుందని ఎలర్ట్‌గా ఉండమని. ఎందుకంటే సభ జరుగుతున్నపుడు. సాధారణంగా కౌన్సిల్‌లో గానీ, అసెంబ్లీ, సెక్రటేరియట్‌లో స్టాండ్ బై సదుపాయం ఉంటుంది. అయినా అప్పుడప్పుడు పోయే అవకాశం ఉంటుంది కాబట్టి చర్యలు తీసుకోమని అధికారులను ప్రత్యేకంగా కోరాను.

మిస్టర్ ఛైర్మన్ః పోయిన వారం ఇక్కడ రెండు గంటలు కరెంటు లేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః శనివారమా సార్? ఆరోజు కౌన్సిల్ సమావేశం లేదనుకుంటా!

మిస్టర్ ఛైర్మన్ః కౌన్సిల్ సమావేశం లేదు గానీ ఆఫీస్ పని చేస్తోంది. డెప్యూటీ ఛైర్మన్ గారు కూడా కార్యాలయంలోనే ఉన్నారు. ఏదో కొంత సాంకేతిక సమస్య వచ్చిందని చెప్పారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః గౌరవ సభ్యులు చంద్రశేఖర్ గారు మొదటి ప్రశ్న వేస్తూ – పరిస్థితి ఆశా జనకంగా లేదన్నారు. ఆశాజనకం అనే పదం it is always debatable. 2003-04 నుంచి ఇప్పటి వరకు విద్యుత్ వినియోగం, విద్యుత్ ఉత్పాదనకు సంబంధించిన గణాంకాలు చూస్తే – అవసరాలు ఒక

వైపు , ప్రభుత్వం చేసే కార్యక్రమాలు ఏమేరకు ఆ అవసరాలకు అనుగుణంగా ఉంటుందన్నది చర్చించవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఆశాజనకంగా లేదనే మాట కొద్దిగా బాధాకరమైనా ప్రజలకు చెప్పవలసిన బాధ్యత మాకుంది కాబట్టి చెబుతున్నాను. ఒక్క గుజరాతు తర్వాత మిగతా అన్ని రాష్ట్రాలకంటే అత్యంత తక్కువ డెఫిసిట్‌గా వున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఇబ్బందులున్నాయి, నేను కాదనడం లేదు. మన విద్యుత్ వినియోగం 2003-04 నుంచి ఇప్పటి వరకు 90 శాతం మేరకు పెరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2003-04 వరకు విద్యుత్ వినియోగం 45 వేల మిలియన్ యూనిట్లు/46వేల మిలియన్ యూనిట్లుంటే ఇప్పుడు 85వేల మిలియన్ యూనిట్లకు చేరుకున్న విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. పారిశ్రామిక వినియోగం దాదాపు రెండింతలు పెరిగింది, అదే విధంగా గృహ విద్యుత్ వినియోగం నూటికి నూరు శాతం పెరిగిన విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను. ఆశాజనకంగా లేకపోయింది అన్నప్పటికీ ప్రభుత్వం గత ఏడెనిమిది సంవత్సరాలుగా ఈ దిశలో చేస్తున్న కృషి ని కూడా గమనించాలని కోరుతున్నాను.

కోస్టల్ ఏరియాలో థర్మల్ పవర్ స్టేషన్స్‌ను ప్రైవేటు వారికిస్తున్నారు, మన రాష్ట్రానికి ఇవ్వకపోవడం దౌర్భాగ్యమన్నారు. 2003లో ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం తీసుకొచ్చింది. ఆ చట్టం లోని సెక్షన్-10 ప్రకారం మర్చంట్ పవర్ ప్లాంట్స్ వాళ్లు తాము ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను ఎవరికైనా అమ్ముకోవచ్చనే కండిషన్ ఉండడం వల్ల అది మన చేతుల్లో లేకుండా పోయింది. అయినప్పటికీ కూడా అత్యవసర పరిస్థితులలో, కెలామిటీస్ వచ్చిన సందర్భంలో, మిగతా అత్యవసర పరిస్థితుల్లో సెక్షన్-11 ను invoke చేసి ఆ ప్రైవేటు కంపెనీల నుంచి విద్యుత్‌ను మనం తీసుకునే అవకాశాన్ని చట్టంలో పొందుపరచడం జరిగింది. మొన్న సమ్మె జరిగిన రోజుల్లో, ఈ సెక్షన్-11 ను ఉపయోగించకుండానే వారితో సమన్వయం చేసుకుని చాలా తక్కువ రేటుకు విద్యుత్‌ను కొన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః తక్కువ రేటు అంటున్నారు, ఎంతో చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః డీటెయిల్స్ వున్నాయి, మీకు కావాలంటే ఇస్తాను. రాబోయే పది సంవత్సరాల ప్లాను గురించి శర్మగారు అడిగారు. 11వ ప్లానులో నాలుగు వేల పైచిలుకు మెగావాట్లను యాడ్ చేయాలని వుంటే ఈ 12వ ప్లానులో మాత్రం we are going ahead with 17000 MW. As of now, the installed capacity of the State is 16010 M.W. వచ్చే ఐదు సంవత్సరాలలో 17వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః డిమాండ్ ఎంత వుంది? ఉత్పత్తి గురించి చెబుతున్నారు గానీ పారిశ్రామిక, గృహ వినియోగానికి సంబంధించిన డిమాండ్ ఎంతో చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః 62125 మిలియన్ యూనిట్లను డిసెంబర్ వరకు సరఫరా చేస్తే, కేవలం 2819 మిలియన్ యూనిట్లను మనం కొన్నాం. డిమాండ్ : 62125+2819 మిలియన్ యూనిట్లు. అంటే దాదాపు 4.5శాతం తక్కువ ఉన్నట్లు అంచనాలు చెబుతున్నాయి. మనం పవర్ జనరేషన్ గానీ, సప్లై గానీ ఎపిఇఆర్‌సి గైడ్‌లైన్స్ ప్రకారం చేస్తుంటాం, subject to 5% deviation. గౌరవ సభ్యులు ఒక ప్రత్యేకమైన విషయాన్ని ప్రస్తావించారు. వాస్తవానికి దానికి సంబంధించిన సమాచారం నా దగ్గర లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి సప్లై చేయకుండానే డిమాండ్ చేశారన్నారు.

శ్రీ జల్లి విల్సన్ః అధ్యక్షా, మన రాష్ట్రంలోని కోనసీమ విద్యుత్ ప్లాంటు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యుత్ సరఫరా చేయకుండానే రూ.1411కోట్లు తమకు చెల్లించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఆ ప్రైవేటు కంపెనీ వారి వాదన విన్న తర్వాత – మీకు ఇవ్వవలసిన పని లేదని చెప్పి వారి వాదనను కొట్టేసింది. వారితోబాటు వేరే ప్రైవేటు సంస్థలు తమకు ఇంకా రూ.6వేల కోట్లు చెల్లించాలని కోరుతూ రకరకాల ప్రయత్నాలు చేసిన తరుణంలో మన ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఆ మొత్తాన్ని కొట్టేసింది. ఈ విషయం మీదృష్టికి ఏమైనా వచ్చిందా?

ఉ. 11.00

SRI PONNALA LAKSHMAIAH: I cannot officially say, but that is a different issue. As you said, Andhra Pradesh Electricity Regulatory Commission has rejected the “Konaseema Claim” and the matter is pending before the Appellate Tribunal, New Delhi. ఈ రెండు విషయాలు అధికారికంగా చాలా స్పష్టంగా చెప్పాము. అయితే, ఒప్పందాలలో వచ్చిన విభేదాలను సరిచేయడానికి న్యాయస్థానాలు, ట్రిబ్యునల్స్ ఉన్నాయి కాబట్టి కుదుర్చుకున్న ఒప్పందాలమేరకే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది. క్యాటగారికల్‌గా ఒప్పందాలకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో పనిచేయదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రయివేటు సంస్థలతో కుదుర్చుకోవడం జరిగింది. ఒప్పందం కుదుర్చుకున్న ప్రకారం వారు పవర్ ప్రొడ్యూస్ చేస్తున్నారా? వారు ప్రొడ్యూస్ చేస్తు న్న పవర్‌నంతటినీ రాష్ట్ర ప్రభుత్వం కొంటున్నదా? ఒకవేళ తేడా వస్తే ఎక్కడ తేడా వచ్చిందో తెలియ చేయవలసినదిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, అసలు డెఫిసిట్ వస్తున్న నేపథ్యంలో ప్రొడ్యూస్ చేసిన కరెంటును కొనకపోవడం అనేది ఉత్పన్నం కాదు. ఒకవేళ రాష్ట్రానికి కేటాయించిన, సప్లై చేయాల్సిన కరెంటు కంటె మిగతా రాష్ట్రాలకు కూడా కరెంటు సప్లై చేసే పరిస్థితుల్లో కూడా డెఫిసిట్ ఉంది కాబట్టి మనం వాళ్ల దగ్గర కరెంటు కొంటున్నామని సభ్యులు గమనించాలి. ఇది వాస్తవం.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, పి.పి.ఏ లన్నీ ఆనర్ చేస్తున్నట్లేనా? వివాదాలకు గల కారాణాలను తెలియచేయవలసినదిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, పిపిఏలు నూటికి నూరు శాతం అమలు చేస్తున్నాము. అయితే పిపిఏలు అమలు చేయడం ఒకటయితే, ఒప్పందాలలో కుదుర్చుకున్న నిబంధనల మేరకు వాటిని అమలు చేసే పద్ధతులలో వివాదాలు వస్తున్నాయి. వాటిని న్యాయస్థానాలు, ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించుకోవచ్చు. ఎట్టి పరిస్థితులలో ఒప్పందాలకు భిన్నంగా మన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని సభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నాను.

2003 వ సంవత్సరంలో వచ్చిన చట్టం ప్రకారం మాత్రమే మన రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు మరియు అమ్మకాలు జరుగుతున్నాయనే విషయాన్ని గుర్తించాలని గౌరవసభ్యులను తమరి ద్వారా కోరుతున్నాను. ఈ విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 11 ను అమలు చేయకుండా పనిచేస్తుంది. సెక్షన్ 11 ను తమిళనాడు ప్రభుత్వం అమలు చేయడం వలన ఆ ప్రభుత్వం ఈ విషయంలో కోర్టుమెట్లు ఎక్కవలసివచ్చిందన్న విషయాన్ని తమరి ద్వారా సభదృష్టి కి తీసుకువస్తున్నాను. అటువంటి పరిణామం మన రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కోకుండా వారితో సమన్వయంతో ముందుకు వెళుతూ, ఈ మధ్యనే జరిగిన సమ్మెకాలం కంటే ముందుగా విద్యుత్ కొనుగోలు చేయడం జరిగిందనే విషయాన్ని కూడా తమరి ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

## MISSING OF WAKF BOARD FILES

LCQ. No.36 (6039) SRI MOHAMMAD JANI, M.L.C.

Will the Minister for Minorities Welfare be pleased to state:

a) Whether it is a fact that number of important files are missing in A.P. State Wakf Board Office; and

b) If so, the details thereof along with the action taken on the concerned?

MINISTER FOR MINORITIES WELFARE (WAKF.III) DEPARTMENT
(SYED MOHAMMAD AHAMADULLAH)

a) Yes Sir.

b) Details are placed on the table of the House.

An enquiry has been initiated and it is in progress.

శ్రీ మహ్మద్ జాని (అసెంబ్లీ) : అధ్యక్షా, వక్ఫ్ బోర్డులో ఒకటికాదు, రెండుకాదు, వంద ఫైళ్లు గల్లంతయ్యాయి. మంత్రిగారు ఈ ప్రశ్నకు 'అవునండి' అని సమాధానం చెప్పారు. మంత్రిగారు యిచ్చిన సమాధానం చదివితే పూర్తిగా అర్థం అవుతుంది. వరుస సంఖ్య 13 లో ఫైల్ నెంబరు కూడా లేదు. ఫైల్ నెంబరు లేకుండా మంత్రిగారు ఆ సమాధానంపై ఎలా సంతకంపెట్టి, హౌజ్‌కు సబ్మిట్ చేశారో అర్థం కావడం లేదు. ఈ విషయం ప్రివిలేజ్ కింద వస్తుంది. మంత్రిగారు హౌజ్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారు. సంవత్సరం క్రితం ఫైళ్లు మాయమయ్యాయి. ఫైళ్లు గల్లంతైన విషయంలో ఇంతవరకూ ఎంతమంది అధికారులను శిక్షించారు? ఎంతమంది అధికారులను సస్పెండ్ చేశారు? ఫైళ్లు దొరికినవా? దొరకలేదా? వక్ఫ్‌బోర్డులో అనధికారులు పనిచేస్తున్నారా? దీనికి ఎవరు బాధ్యులు?

MR. CHAIRMAN: Investigation is under progress.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, thank you, regarding these missing files…

جناب الطاف حیدر رضوی (Sri Altaf Hyder Razvi): صاحب! اب اس میں یہ کہا گیا ہے کہ وقف بورڈ کے فائلس missing ہیں، منسٹر صاحب اپنے جواب میں بھی کہہ رہے ہیں کہ فائلس missing ہیں۔ اس میں list enclose کی گئی ہے جو منسٹر صاحب کے نام سے ہے، مگر بغیر دستخط کے ہے۔ دوسری چیز جواب آتا ہے سیکریٹری، محکمہ اقلیتی بہبود کی جانب سے ان کی دستخط کے ساتھ۔ جب additional information کی فہرست provide کی جارہی ہے، تو یہاں پر منسٹر صاحب کا نام ہے۔ خیر اس میں ہم کو کوئی اعتراض نہیں ہے۔

MR. CHAIRMAN: Reply is approved by the Minister.

SRI SYED ALTAF HYDER RAZVI: Yes sir, the problem here is that all these files and the institutions......

جناب الطاف حیدر رضوی (Sri Altaf Hyder Razvi): صاحب! جتنے بھی اوقافی جائیدادوں کے مقامات ہیں، یہ سب بہت prime lands ہیں جو کئی کروڑ روپے کی مالیت کے ہیں۔ آپ جہاں کہہ رہے ہیں کہ فائلس missing ہیں، اب یہ معلوم نہیں ہو رہا ہے کہ آیا وہ فائلس واقعی missing ہیں، یا conveniently غائب کر دئے گئے ہیں، یا پھر اس میں کچھ اور matter ہے۔ میں پوچھنا چاہوں گا کہ یہ فائلس کب سے missing ہیں؟ یہ فائلس کتنے سال سے وقف بورڈ سے غائب ہیں؟ دوسری چیز ہے کہ منسٹر صاحب کو specifically یہ بتانا چاہئے کہ جب اتنے سال سے فائلس missing ہیں، تو اس سلسلہ میں کیا کاروائی کی گئی؟ کتنے ملازمین کے خلاف action لیا گیا؟ کتنوں کو suspend اور terminate کیا گیا؟ کتنوں کے خلاف criminal cases بک کئے گئے؟

SRI ALTAF HYDER RAZVI: Sir, hundreds and thousands crores of Rupees worth of lands located in and around Ranga Reddy District and within the Hyderabad City i.e., prime location, and as far as my knowledge goes, the concerned file is pending since 2009. Though enquiry has been initiated three years back, nothing has come out of the enquiry. I demand that a C.B.I enquiry may be conducted into this entire episode as it appears to be a big scam.

جناب الطاف حیدر رضوی (Sri Altaf Hyder Razvi): صاحب! منسٹر صاحب کو specific answer دینا چاہئے کہ یہ فائلس کب سے missing ہیں، اور اس سلسلہ میں کیا action لیا گیا؟ میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ چیزیں پوچھنا چاہتا ہوں۔

جناب پیر شبیر احمد (Sri Peer Shabbir Ahmed): صاحب! سکندرآباد اسٹیشن کے سامنے ایک سرائے ہے، جس پر بورڈ لگا ہوا کہ 'اللہ رکھا سرائے'۔ یہ کروڑوں روپئے کی جائیداد ہے۔ میں ایک سال سے کہہ رہا ہوں کہ اس کی فائل بھی وقف بورڈ میں نہیں ہے۔ یہاں پر بھی اس کی entry نہیں ہے۔ اس سلسلہ میں بھی منسٹر صاحب کو بتانا چاہئے۔

ఉ.11.10

శ్రీ టి. భాను ప్రసాదరావు ( స్థానిక సంస్థలు) ః అధ్యక్షా, మంత్రిగారు ఫైళ్లు కనిపించకుండా పోయాయని సమాధానం చెప్పారు. అయితే, దాదాపు గత పది సంవత్సరాలుగా కోర్టులో వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన చాలా కేసులు నడుస్తున్నాయి. వాటికి సంబంధించి అడ్వకేట్లు ఆస్తులన్నీ వక్ఫ్‌బోర్డుదే అయినప్పటికీ, అందుకు సంబంధించి ఎటువంటి పత్రాలు మావద్ద లేవని రిప్రజెంట్ చేస్తున్నారు. కొన్నిప్రాంతాలలో 200 గజాలు, 300 గజాలు ప్లాటింగ్ చేసి అమ్మేసిన స్థలాలను మధ్యతరగతి ప్రజలు కొనడం జరిగింది. దాదాపు 10 సంవత్సరాలనుండి వాటిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేక వారు చాలా

ఇబ్బంది పడుతున్నారు సార్. వారు అడిగితే, వక్ఫ్ బోర్డు దగ్గర ఎటువంటి డాక్యుమెంట్లు లేవని అంటున్నారు. కాబట్టి వాళ్లకు పెనాల్టీ ద్వారా రెగ్యులేట్ చేసే అవకాశం వక్ఫ్ బోర్డు ఇచ్చినట్లయితే, మధ్యతరగతి వాళ్లకు ప్రయోజనం చేకూరుతుంది. డాక్యుమెంట్లు లేవని అంటున్నారు కాబట్టి, వాళ్ల స్థలాలను రెగ్యులేట్ చేయమని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సయ్యద్ మహమ్మద్ అహ్మదుల్లాః అధ్యక్షా, ఇంతకుముందు సభ్యులు నూరు ఫైళ్లు కనిపించకుండా పోయాయని అన్నారు. కానీ, మాకు వచ్చిన లిస్ట్ ప్రకారం మొత్తం19 ఫైళ్లు మిస్ అయ్యాయి సార్. దానిపై విచారణకు అధికారిని నియమించడం జరిగింది. విచారణ జరిగిన తరువాత ఎన్ని ఫైళ్లు కనిపించకుండా పోయాయనే విషయం తెలిసిన తరువాత తప్పకుండా ఆయా అధికారులపై చర్య తీసుకుంటాము. అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా పెడతాము.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఫైళ్లు ఎప్పటినుండి కనిపించకుండా పోయాయి?

శ్రీ సయ్యద్ మహమ్మద్ అహ్మదుల్లాః 2009 వ సంవత్సరంలో పోయాయి.

శ్రీ మహ్మద్ జానీః సభను అగౌరవపరుస్తున్నారు. Sir, ask the officer to furnish the information.

శ్రీ సయ్యద్ మహమ్మద్ అహ్మదుల్లాః కనిపించకుండా పోయిన ఫైళ్ల విషయమై విచారణ జరిపించి తప్పకుండా చర్య తీసుకుంటాము. కొత్త ఫైళ్లు బిల్ట్ అప్ చేయమని చెప్పాము. జానీగారు అడిగిన 13వ వరుస సంఖ్యలో గల ఫైలు నంబరు 118/B2/M/ Hyderabad/97

శ్రీ మహ్మద్ జానీః ఫైలు కనిపించకుండా పోయి మూడు సంవత్సరాలైంది. సంబంధిత అధికారులను డిస్మిస్ చేయండి.

శ్రీ సయ్యద్ మహమ్మద్ అహ్మదుల్లాః వాళ్ల మీద ఎన్క్వైరీ చేస్తున్నాము. We will take action.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, in Andhra Pradesh State Wakf Board, a large number of files are missing. The matter came repeatedly in the newspapers. Specific complaints have been received by the A.P. State Wakf Board. Now, the enquiry has taken three good years. Hundreds and thousands of crores of Rupees worth of lands are involved. Sir, I would like to know what is the outcome of the enquiry? Certain employees were identified who were responsible for misplacing these said files. I would like to know what action has been initiated against those employees? Sir, lastly there are two main important issues. In Ranga Reddy District, there is an issue of Ac.442 of land. Two Ex-Officials were appointed by the Government i.e., Special Officer and the Chief Executive Officer. They are involved in misappropriation and irregularities. A specific FIR was booked on their names. In another case pertaining to Moin Manzil in Abids, a very

prime property, NOC was issued saying that it is not a Wakf Property, but in fact it is a wakf property. Sir criminal cases were also booked against the guilty but no action has been initiated against them. Government in fact has dropped the enquiry against those employees and retired them from service. How is it possible Sir? Why no action has been initiated against them and why the Government is not taking a lead in saving the Wakf Properties. Sir, I want a specific answer from the Minister.

శ్రీ కనుకుల జనార్ధనరెడ్డి ( నామినేటెడ్ ) ః లక్షల కోట్ల రూపాయల వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమైపోతున్నాయి సార్. దీనిపై ఒక హౌజ్ కమిటీ వేయాలి సార్. 2009 లో అధికారుల దృష్టికి వచ్చింది, కానీ అంతకు ముందే ఫైళ్లు పోయాయి. మంత్రిగారు ఎప్పటివరకూ చర్యలు తీసుకుంటారు? మేము కౌన్సిల్‌లో ఉన్నప్పుడు పూర్తవుతుందా? లేదా? దీనిపై సభాసంఘాన్ని వేయాలి. తెలుగువాళ్ల బొందలగడ్డని కాపాడలేకపోతున్నాము కనీసం ముస్లిం ప్రాపర్టీనైనా కాపాడకపోతే ఎలా సార్ ?

( సర్వశ్రీ చేరుపల్లి సీతారాములు, జల్లి విల్సన్, కనుకుల జనార్ధన రెడ్డి, కె.ఆర్.ఆమోస్ తదితరులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి హౌజ్ కమిటీ వేయాలని పట్టుబట్టసాగారు.)

శ్రీ జల్లి విల్సన్ ః న్యాయం జరగాలంటే హౌజ్ కమిటీ వేయాల్సిందే సార్.

(అంతరాయం)

శ్రీ సయ్యద్ మహమ్మద్ అహ్మదుల్లాః అధ్యక్షా, ఈ విచారణ మూడు, నాలుగు నెలలలో పూర్తి చేస్తామని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Complete it soon.

శ్రీ మహ్మద్ జానిః రిపోర్టును ఎవరికి సబ్మిట్ చేస్తారో మంత్రిగారిని చెప్పమనండి సార్.

MR. CHAIRMAN: You submit the report to the House.

SYED MOHAMMAD AHAMADULLAH: Yes sir.

--- Interruptions ---

(SRI SYED ALTAF HYDER RAZVI and SRI SYED AMINUL HASAN JAFRI rushed to the Well and started raising slogans such as
“We demand House Committee on Wakf Properties"
“We want justice on this issue”)

SRI SYED ALTAF HYDER RAZVI ( Assembly) : Sir, the corrupt employees have not even been suspended. Take the sense of the House. Opposition Party Members and Ruling Party Members everyone wants constitution of a House Committee.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్ ) ః అధ్యక్షా, ఈ కేసుయొక్క తీవ్రతను బట్టి ,గౌరవ సభ్యులు దీనిపై సభాసంఘం వేయాలని డిమాండ్ చేస్తున్న దృష్ట్యా, కనీసం మూడు, నాలుగు నెలలలో మంత్రిగారు విచారణ పూర్తిచేసి, విచారణ ఔట్‌కం ద్వారా తగిన యాక్షన్ తీసుకుని సభకు వస్తామని తెలియజేస్తున్నాము.

Sri Syed Altaf Hyder Razvi: Sir, who is responsible for the lapses?

جناب الطاف حیدر رضوی (Sri Altaf Hyder Razvi): چیرمین صاحب! جو کام تین سال میں مکمل نہیں ہوا، وہ تین مہینے میں کیسے ہوسکتا ہے؟

جناب امین الحسن جعفری (Sri Ameenul Hasan Jafri): نہیں صاحب! اس مسئلہ میں ہاؤز کمیٹی تشکیل دینا ضروری ہے۔

جناب چیرمین (Mr.Chairman): ہم دیکھیں گے، ہم دیکھیں گے۔

جناب الطاف حیدر رضوی (Sri Altaf Hyder Razvi): نہیں صاحب! ہاؤز کمیٹی constitute کرنا ضروری ہے۔

جناب سید محمد احمد اللہ (Sri Syed Md.Ahmedullah): دیکھئے رضوی صاحب! ---

Sri Syed Altaf Hyder Razvi: Sir, even today the files are missing…..

శ్రీ ఎమ్.వి.ఎస్.శర్మ ః ఈ బడ్జెట్ సెషన్‌లోగా పూర్తిచేయమనండి సార్.

ఉ. 11. 20

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు డిమాండు చేస్తున్న అంశం ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. ఇంకా మరింత ఆలస్యం చేయడం సబబు కాదు. ఈ విషయంపై వెంటనే ఒక హౌజ్‌కమిటీని నియమించి మూడు నెలల్లో విచారణ పూర్తి చేయాలనేది వారి ఉద్దేశ్యం. వారు చెబుతున్న మరో విషయమేమంటే, ఈ ల్యాండ్‌మీద చాలామంది మధ్య తరగతి ప్రజలు, పేద ప్రజలు ఇళ్లు కట్టుకుని నివసిస్తున్నారు. ఒకవేళ వారిని డిస్‌ప్లేస్ చేస్తే వారు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. ఆ విషయంలో ఏదైనా న్యాయం చేయాలని వారు అడుగుతున్నారు. ఈ ప్రశ్నకు సంబంధించి మూడు నెలల్లోగా విచారణ పూర్తి చేసి అందుకు బాధ్యులైన వారిని ప్రభుత్వం తప్పకుండా శిక్షించడం జరుగుతుంది.

MR. CHAIRMAN: It will take more time to constitute a House Committee. Let us not to waste the time. You are very interested to safeguard and also to protect the Wakf Board properties. Let them come within two months.

(INTERRUPTION)

శ్రీ మహ్మద్ జాని: అధ్యక్షా, మార్చి 29 లోగా అంటే ఈ బడ్జెటు సెషన్స్ పూర్తయ్యేలోగా ఈ విషయంలో విచారణ పూర్తి చేయాలని వారిని ఆదేశించండి.

MR. CHAIRMAN: Mr. Syed Altaf Hyder Razvi and Mr. Syed Aminul Hasan Jafri you come with some Preliminary Report.

SRI SYED ALTAF HYDER RAZVI: (without mike) The employees which are identified should be removed.

MR. CHAIRMAN: I have got your point. Now, I will go to the next Question.

## హుస్సేన్‌సాగర్ సరస్సు కాలుష్యం

ప్రశ్న నెం. 5967

శ్రీ రెడ్డివారి రెడ్డపరెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) హుస్సేన్‌సాగర్ సరస్సు తీవ్రంగా కలుషితమయిందనీ, ఆ కారణంగా సరస్సు పరిసర ప్రాంతం కూడ వాయు కాలుష్యానికి కారణమవుతున్నదనే వాస్తవం ప్రభుత్వానికి తెలుసా;

**ఆ)** అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమటి?

## గౌ. మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ ఎం. మహీధర్ రెడ్డి )

అ) అవునండీ, హుస్సేన్‌సాగర్ సరస్సులోకి నాలుగు నాలాల ద్వారా వచ్చి చేరే ప్రవాహాల కారణంగా కాలుష్యమయింది. అనేక సంవత్సరాలుగా పారిశ్రామిక వ్యర్థాలతో కూడిన గృహ సంబంధిత మురుగునీరు హుస్సేన్‌సాగర్‌లోకి వచ్చి చేరుతున్నది.

ఆ) సరస్సు ఆ పరిసరాల పర్యావరణాన్ని సంపూర్ణంగా మెరుగు పరచడానికి బాగా పేరుకుపోయిన అవక్షేపాలను తొలగించడమే కాకుండా సరస్సులోకి ప్రవేశిస్తున్న కాలుష్య కారకాలను నివారించడం ద్వారా, సరస్సు నీటి నాణ్యతను మెరుగుపరచే ఉద్దేశ్యంతో హైదరాబాదు మహానగర అభివృద్ధి సంస్థ, హుస్సేన్‌సాగర్ సరస్సు పరీవాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టును చేపట్టింది. "జైకా" ఆర్థిక సహాయంతో కూడిన ప్రాజెక్టు వ్యయం రూ. 370 కోట్లు. సరస్సు నీటి నాణ్యతను మెరుగు పరచిన తరువాత వెలువడుతున్న దుర్గంధాన్ని వాయు కాలుష్యాన్ని నివారించడమవుతుంది. 2013, మార్చి నాటికి ప్రాజెక్టు పూర్తి కాగలదని ఆశించడమయింది.

శ్రీ రెడ్డివారి రెడ్డపరెడ్డి ( నామినేటెడ్ ) : శాశ్వత పరిష్కారంలో భాగంగా ఆ పారిశ్రామిక వ్యర్థాలు హుస్సేన్‌సాగర్ సరస్సులో మిక్స్ కాకుండా వాటిని డైవర్ట్ చేయడానికి మీరు చేపట్టిన ప్రాజెక్టులో ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

Treating all the industrial effluents it is not possible. Are there any long term measures?

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : అధ్యక్షా, హుస్సేన్‌సాగర్ పొల్యూషన్‌కు సంబంధించి ప్రధానంగా కూకట్‌పల్లి మరియు జీడిమెట్ల ప్రాంతాలనుంచి వస్తున్న కాలువల ద్వారా మురుగునీరు హుస్సేన్‌సాగర్‌లోకి వచ్చి చేరుతున్నది. ఆ రెండు ప్రాంతాలలో ఉన్న పారిశ్రామిక ప్రాంతాలలో కెమికల్ ప్లాంట్లు, ఫార్మాసూటికల్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం పొల్యూషన్ కంట్రోల్ చేయడంకోసం ఎన్ని చర్యలు తీసుకున్నా రాత్రిపూటనో లేక మరో పద్ధతిలోనో పారిశ్రామిక వ్యర్థాలతో కూడిన కలుషిత నీటిని ఆయా పరిశ్రమలు కాలువల ద్వారా వదులుతున్న నేపథ్యంలో చుట్టుప్రక్కల ప్రాంతాలకు చెందిన లక్షలాదిమంది ప్రజల ఆరోగ్యం పాడవడమే కాకుండా హుస్సేన్‌సాగర్ నీళ్లను ఎంత శుభ్రపరిచినా అవి పూర్తిగా కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. హుస్సేన్‌సాగర్ సరస్సులోకి పారిశ్రామిక ప్రాంతాలనుంచి వస్తున్న కలుషిత నీటిని ఆపడానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మరియు జి.హెచ్.ఎమ్.సి వారు కలిసి ఒక సమీకృత ప్రణాళికను తయారుచేసి ఆ కలుషిత నీటిని హుస్సేన్‌సాగర్‌లో కలవకుండా చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలి. ఈ సమస్య గత 30 సంవత్సరాలనుంచి ఉన్నది. అది రోజురోజుకు ఎక్కువ అవుతున్నది. తాత్కాలిక చర్యలు ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించలేవని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని తమరి ద్వారా మంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ( కందుకూరు ) ః అధ్యక్షా, సభ్యులు సర్వశ్రీ రెడ్డప్పరెడ్డి గారు, శ్రీ చంద్రశేఖరరావు గారు చెప్పినట్లుగా, పర్మినెంట్ ట్రీట్‌మెంట్ అనేది టోటల్ ఎఫ్లూయంట్‌కు నాలుగు ప్రధాన నాలాల ద్వారా వస్తున్న నీటిని పరిశుద్ధం చేయడమనేది దశల వారీగా చేపట్టే కార్యక్రమం. ఈ దశల వారీ కార్యక్రమంలో భాగంగానే, జైకా వారి ఆర్థిక సహాయంతో హుస్సేన్‌సాగర్‌లో ఉన్న నీటి మట్టాన్ని తగ్గించకుండా ఉండడానికి కొంత మేరకు నీటిని పరిశుద్ధం చేసి దానిలో వదులుతూ, మిగతా మురుగునీటికి సంబంధించి 7 చోట్ల డైవర్షన్ స్ట్రక్చర్స్‌ను కట్టి ఎవరికి ఇబ్బంది కలుగకుండా వీటిని మూసీ నదీ పరివాహక ప్రాంతంలోని దిగువ భాగంలో కలపడానికి ఒక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. పనులు వివిధ దశలలో ఉన్నాయి. ఈ పనులన్నింటినీ మార్చి, 2013 నాటికి పూర్తి స్థాయిలో చేయడం కోసం అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నాం.

రెండవది, ఎక్కడైతే వాయు కాలుష్యం ఉందని సభ్యులు చెబుతున్నారో, వాయు కాలుష్యాన్ని నివారించడానికి హుస్సేన్ సాగర్‌లో ఇటీవల కాలంలో క్రొత్తగా ఫౌంటేయిన్స్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫౌంటేయిన్స్ ద్వారా ఆక్సిజన్‌ను ఎక్కువగా నీళ్లలోకి పంపించే కార్యక్రమం కూడా కొనసాగుతోంది. ఏదేమైనా, ఎక్కువ శాతం నీటిని పరిశుద్ధం చేస్తూ, మిగిలిన పరిశ్రమల నాలాల ద్వారా వస్తున్న, ప్రధానంగా కూకట్‌పల్లి నాలా ద్వారా వస్తున్న నీటిని కొంతమేర పూర్తి స్థాయిలో పరిశుద్ధం చేస్తున్నాం. మిగతా నీరు ఎక్కడా ఈ సరస్సులో కలవకుండా ఉండడానికి డైవర్షన్ స్ట్రక్చర్స్‌ను కట్టి మిగతా నీటిని కూడా మూసీ నదీ దిగువ భాగంలో ప్రస్తుతానికి కలుపుతూ, భవిష్యత్తులో అంచెలంచెలుగా ప్రణాళికలు తయారుచేసుకొని పరిశ్రమల నాలాల ద్వారా వచ్చే నీటి మొత్తాన్ని పరిశుద్ధం చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి ః అధ్యక్షా, వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి హుస్సేన్‌సాగర్‌ను క్లీన్ చేయడమనేది చాలా సంవత్సరాల నుండి జరుగుతోంది. ఇప్పుడు మంత్రి గారు కూడా చెప్పారు. ఖైరతాబాద్ నుండి వచ్చే మురుగునీటి ప్లాంట్ ఒకటి పనిచేయడం లేదు. దానిని బంద్ చేసి పెట్టారు. దానిని ఎప్పటిలోగా క్లీన్ చేయగలుగుతారో చెప్పాలి? రెండవది, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి హుస్సేన్‌సాగర్‌ను క్లీన్ చేస్తున్నారు కాని, హుస్సేన్‌సాగర్ దగ్గరున్న జలవిహార్ అనే ఫంక్షన్ హాల్‌లో కొన్ని వేల మంది ఫంక్షన్లు చేసినప్పుడు వదిలే మురుగు నీరు ఎక్కడికి పోతుంది? ఆ నీటిని వేరు చేసే ఉద్దేశ్యం ఏమైనా ఉందా? దాని కోసం ఏరకమైన చర్యలు చేపట్టగలుగుతారో తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

11.30am

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, మన రాష్ట్రంలో ఎక్కడ చూసినా కూడా పారిశ్రామిక వ్యర్థాలకు కానీ, వాటర్ ట్రీట్‌మెంట్‌కు కానీ మనం అనుకున్న పారామీటర్స్‌లో ట్రీట్‌మెంట్ జరగడం లేదనేది వాస్తవం. రెండవది హుస్సేన్‌సాగర్ విషయంలో కూడా ట్రీట్‌మెంట్ చేసి పారిశ్రామిక వ్యర్థాలను వదులుతామంటే మాత్రం జరిగేది కాదు. గతంలో పెట్టుకున్న ''నేషనల్ రివర్ కన్జర్వేషన్ ప్రోగ్రాం'' విధంగానే, మనం కూడా రివర్ కన్జర్వేషన్ బేసిస్ మీద ఒక ప్రోగ్రాం పెట్టుకుని డైవర్సిఫికేషన్ చేస్తే కానీ జరిగే పనికాదు. ఖచ్చితంగా డైవర్సిఫికేషన్ జరగాలి కాబట్టి దయచేసి దాని మీద దృష్టి పెట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః అధ్యక్షా, జైకా ద్వారా 370 కోట్ల రూపాయలు పెట్టి హుస్సేన్‌సాగర్ క్లీనింగ్ చేస్తున్నారని మంత్రిగారు తెలిపారు. దీనితోపాటు ఎస్.సి, ఎస్.టిలకు కేటాయించిన సబ్ ప్లాన్ అమౌంట్‌ను కూడా హుస్సేన్‌సాగర్ క్లీనింగ్ కోసం వాడుతున్నారని పేపర్‌లో వార్తలు వస్తున్నాయి. దళితుల అభివృద్ధి కోసం కేటాయించబడిన సొమ్మును హుస్సేన్‌సాగర్‌ను క్లీన్ చేసేదానికి ప్రభుత్వం ఎంత తీసుకున్నది మంత్రిగారి దగ్గర వివరాలు ఏమైనా ఉంటే దయచేసి చెప్పమని అడుగుతున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి ః అధ్యక్షా, హుస్సేన్‌సాగర్‌ను తీర్చిదిద్దాలంటే సాయంత్రం ఒక గంట అక్కడ ఉంటే దానియొక్క ఇబ్బంది ఎట్లుంటుందో మంత్రిగారికి అర్థమవుతుంది. హుస్సేన్‌సాగర్ దగ్గర నుండి ప్రయాణం చేస్తుంటే చెడువాసన వస్తుంది. ట్యాంక్‌బండ్ దిగి మున్సిపాలిటీ ఆఫీసుకు వస్తుంటే అక్కడ దారిలోఒక డ్రైనేజి వస్తుంది. ఆ డ్రైనేజి దగ్గర నుండి వచ్చే చెడువాసన లిబర్టీ దాకా వ్యాపించి భరించలేనంతగా ఉంటుంది. హుస్సేన్‌సాగర్ వద్దకు దేశ, విదేశీయులు వస్తారు. సెక్రటేరియట్ కూడా దగ్గరలోనే ఉంది. కాబట్టి హుస్సేన్‌సాగర్‌ను తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఖైరతాబాద్ నుంచి వాటర్ రాకుండా డైవర్ట్ చేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? హుస్సేన్‌సాగర్‌ను తీర్చిదిద్దడానికి ఆస్ట్రేలియా నుండి డబ్బు సహాయం చేస్తామని ఆ మధ్య పేపర్‌లో వచ్చింది. ఆ మాట వాస్తవమా? ఏ దేశమైనా సహాయం చేస్తోందా?

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు ః అధ్యక్షా, హుస్సేన్‌సాగర్‌లో గణేష్ నిమ్మజ్జనాలు జరగడం వల్ల పొల్యూషన్ ఎక్కువవుతుంది కాబట్టి నిమజ్జనాలకు ప్రత్యామ్నాయమైన ఏర్పాట్లు చేస్తే హుస్సేన్‌సాగర్ పొల్యూషన్ తగ్గడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దానిపై ఏదైనా చర్య తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం.మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, హుస్సేన్‌సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే ప్రణాళిక ఏమీ లేదు. ఈ ప్రాజెక్టును జైకా (జపాన్ ఇంటర్నేషనల్ కో- ఆపరేటివ్

ఏజెన్సీ) ఫండ్స్ నుండి ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఎక్కడా కూడా ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కు సంబంధించిన ఫండ్స్‌ను దీనిలో ఏ రకంగానూ వినియోగించడం జరగలేదు. ఎస్.సి, ఎస్.టిలకు సంబధించి వాళ్ళ జనాభా జాస్తిగా ఉన్న 22 స్లమ్స్‌కు లబ్ధి చేకూర్చే కార్యక్రమం కూడా ఈ ప్రాజెక్టులో అంతర్లీనంగా ఉంది. వాళ్ళకు కేటాయించిన నిధులు వినియోగించడంలేదు. దీనిలోనే ప్రత్యేకంగా నిధులు కేటాయించి వారికి ఉపాధి శిక్షణకు, అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగింది. గౌరవ సభ్యులు సాయంత్రంపూట హుస్సేన్‌సాగర్ దగ్గర తిరగమన్నారు.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః ఎస్.సి, ఎస్.టి స్లమ్స్‌కు సంబంధించిన........

మిస్టర్ ఛైర్మన్ ః మంత్రిగారు ముందు రిప్లై కంప్లీట్ కాలేదు. మధ్యలోనే మీరు లేచి అడుగుతున్నారు.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః సప్లిమెంట్ వేరు, సమాధానం వేరు సార్.

శ్రీ యం.మహీధర్ రెడ్డి ః ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ నుంచి ఒక్క రూపాయి కూడా హుస్సేన్‌సాగర్ లేక్ ఇంప్రూవ్‌మెంట్‌కు ఖర్చు పెట్టడం లేదని స్పష్టం చేస్తున్నాను. సాయంత్రం సమయంలో హుస్సేన్‌సాగర్ చుట్టు తిరిగితే తెలుస్తుందని గౌరవ సభ్యులు కొందరు సూచించారు. ఎక్కడ నుండి వ్యర్థాలు వస్తున్నాయో పరిశీలించడంతోపాటు, నాలాలు హుస్సేన్‌సాగర్‌లో జాయినయ్యే ఎంట్రన్స్ పాయింట్‌లో చేకూరుతున్న వ్యర్థాలను తరలించడం, డ్రెడ్జ్ చేయడం వంటి కార్యక్రమాలతోపాటు ఎక్కువ సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పెట్టి వీలైనంతవరకు పరిశుద్ధమైన నీటిని హుస్సేన్‌సాగర్‌లో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ ః ఖైరతాబాద్ నాలా గురించి.

శ్రీ యం.మహీధర్ రెడ్డి ః ఖైరతాబాద్ నాలా కూడా ఇంప్రూవ్ చేయడం జరుగుతుంది. సెకండరీ లెవల్‌లో దీనికి సంబంధించిన ఫంక్షన్ జరుగుతోంది. దీనిని వినియోగంలోకి తేవడంతోపాటు, పరిశుద్ధమైన నీటిని తయారుచేసే విధంగా చేయడానికి మార్చి నుండి పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము. అలాగే ప్రాజెక్టుకు సంబంధించిన నిధులు 2016 సంవత్సరం వరకు ఖర్చు పెట్టుకునే అవకాశం ఉన్నప్పటికీ అంత సమయాన్ని తీసుకోకుండా, అక్కడ ఉన్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తరపు నుండి కూడా 2013 సంవత్సరం మార్చి నాటికే సంపూర్ణంగా, వేగవంతంగా పూర్తి చేయాలనే కృత నిశ్చయంతో కూడా ఉండడం జరుగుతోంది.

గణేష్ విగ్రహాలు, కాళీమాత విగ్రహాల నిమ్మజనానికి సంబంధించిన వ్యర్థాలను ట్యాంక్‌బండ్ నుండి తొలగించడానికి కొద్దిగా ఇబ్బందులున్నాయి. అక్కడ డ్రెడ్జింగ్‌లాంటి పనులు చేయడానికి ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న లోతు, ఇతర పరిస్థితుల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నందున ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్ళడం జరుగుతోంది. సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న నిమజ్జన ప్రాంతాలలో ఈ ఉత్సవాలు పూర్తయిన వెంటనే ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా వెనువెంటనే తొలగించే కార్యక్రమాన్ని మేము, మాతోపాటు ఇతర డిపార్టుమెంట్‌వారు కూడా చేయడం జరుగుతోంది. అలాగే జలవిహార్‌కు సంబంధించి కోర్టు ఉత్తర్వుల మేరకు దీనికొక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు కమిటీవారు ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తున్నారు. ఈ కమిటీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో పనిచేస్తోంది. జలవిహార్‌కు ఇచ్చిన అనుమతులను ఎక్కడైనా ఉల్లంఘిస్తే సంపూర్ణంగా వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వారి వ్యర్థాలను నేరుగా మన వాటర్ వర్క్స్ వారు నాలాలకు కలిపే విధంగా అనుమతులను ఇవ్వడం జరిగింది. అనుమతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాము.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః అధ్యక్షా, మంత్రిగారు 22 స్లమ్స్‌ను డెవలప్ చేస్తున్నామని అన్నారు. దీనికి ఏ డబ్బు వాడుతున్నారు. ఈ 370 కోట్ల రూపాయలతోటా లేక ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌లోని డబ్బులోతో డెవలప్ చేస్తున్నారా?

## DEVELOPMENT OF SLUMS IN GHMC UNDER RAJIV AWAS YOJANA

LCQ No. 40 (5975)

S/Sri K.R.Amos
K.V.V.Satyanarayana Raju,
Dr.M.Geyanand, MLCs.

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

a) Whether it is a fact that development of slums in GHMC area is being taken up under Rajiv Awas Yojana;

b) If so, the number of slums identified and the funds allocated in each Assembly constituency; and

c) The criteria of selection of slum areas under the scheme?

HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT: (SRI M. MAHEEDHAR REDDY)

a) Yes, Sir.

b) Slum fees action plan has been prepared for 24 Assembly Constituencies with a tentative estimated cost of Rs.12054.43 crore to be taken up in 5 years period covering 1476 slums.

c) Sir, the following criteria are adopted:

1. Poverty Index Parameters
2. Infrastructure Deficiency Index Parameter.

శ్రీ కె.ఆర్.ఆమోస్ ః నా క్వశ్చన్‌లో ప్రతి శాసన సభ నియోజకవర్గానికి కేటాయించిన నిధుల మొత్తం ఎంత అని అడిగాను. దానివల్ల ఈ వచ్చే డబ్బును శాసనసభ నియోజకవర్గం ప్రకారం డిస్ట్రిబ్యూట్ చేస్తే అది ప్రాపర్‌గా యుటిలైజ్ అవుతుంది. అలాగే ఆ శాసనసభ పరిధిలో స్లమ్స్ ఎన్ని ఉన్నాయనే దానిని కూడా లెక్క తీసుకుంటే ప్రయారిటీ బేసిస్ మీద ఫండ్స్ అలోకేషన్ అయ్యిందా, లేదా అనేది కూడా తెలుస్తుంది.

ఉ. 11.40,

ఏ విధంగా చూసినా, ఇది భవిష్యత్తుకు పనికి వస్తుంది కాబట్టి, ఐదు సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజెక్టు కాబట్టి, దీనికి సరైన మెథడ్స్ అడాప్ట్ చేసి, వందశాతం ఫలితాలు వచ్చేలా చేస్తే బావుంటుంది.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వివరాలు ఉన్నాయి. ఇది చదవమంటే చదువుతాను. లేకపోతే, ఒక కాపీని సభ్యులకు పంపించమంటే పంపిస్తాను.

MR. CHAIRMAN : Let them have a copy.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ (స్థానిక సంస్థ )ః అధ్యక్షా, రాజీవ్ ఆవాస్ యోజన అనేది చాలా మంచి పథకం. ఒక మంచి సంకల్పంతో, ప్రవేశపెట్టినందుకు మేము ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. అయితే, ఇందులో గైడ్‌లైన్స్ ప్రకారం భారత ప్రభుత్వం నుండి కాంట్రిబ్యూషన్ 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి 20 శాతం, బెనిఫిషరీలకు 30 శాతం పెట్టారు. మురికి వాడలలో రోజువారీ కూలీలు, రిక్షావాళ్లు, ఆటో డ్రైవర్లు మొదలైన వారికి ఇంత శాతం చొప్పున కాంట్రిబ్యూషన్ చేయాలంటే వారికి చాలా కష్టమవుతుంది. కాబట్టి ప్రభుత్వం దీనికి సంబంధించిన ఆలోచన చేసి 30 శాతం కాకుండా మినిమమ్ 10 శాతం చేసే

ఆలోచన ఏమైనా ఉందా? కనీసం ఎస్.సి., ఎస్.టి., వికలాంగులకు, వితంతువులకు ఈ కాంట్రిబ్యూషన్ ఇచ్చే ఆలోచన ఏమైనా ఉందా? ఎందుకంటే, వారికి 30 శాతం చొప్పున కాంట్రిబ్యూషన్ చెల్లించాలంటే, దాదాపు 3, 4 లక్షల రూపాయల వరకూ అవుతుంది కాబట్టి కనీసం ఎస్.సి., ఎస్.టి.లకు అయినా 10 శాతం తగ్గించే ఆలోచన ఉందా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాము.

డా. గేయానంద్ ( కడప, అనంతపూర్, కర్నూలు )ః అధ్యక్షా, రాజీవ్ ఆవాస్ యోజన పథకం క్రింద ఐదు సంవత్సరాలలో ఈ ప్రణాళిక రూపొందించామని మంత్రిగారు చెప్పారు. ఐదు సంవత్సరాలంటే ఏ సంవత్సరం నుంచి ఏ సంవత్సరం వరకు? ఇప్పటికి ఎన్ని సంవత్సరాలు పూర్తి అయినాయి? కేంద్ర ప్రభుత్వం నుంచి ఏ మేరకు నిధులు వచ్చాయి? రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి ఏ మేరకు నిధులను కేటాయించింది. ఈ కేటాయించిన నిధులలో ఎంతవరకూ ఖర్చు అయ్యాయి, ఇంకా ఎంత మిగిలింది తదితర వివరాలను మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. దీని గురించిన ఒక అపోహ ప్రజలలో ఉంది. అదేమంటే, రాజీవ్ ఆవాస్ యోజన పేరుతో హైదరాబాదు నుంచి స్లమ్స్‌ను రీ లొకేట్ చేస్తున్నారని అన్నారు. కొన్ని వందల వేల స్లమ్స్‌ను నగరం బయటకు పంపించడానికి, అక్కడ ఉండే వారిని రీ లొకేషన్ చేయడానికని చెబుతున్నారు. ఈ రీ లొకేషన్ క్రింద ఎన్ని స్లమ్స్‌ను మీరు ఐడెంటిఫై చేశారు? వారందరూ ఉపాధి కోసం ఇక్కడకు వచ్చారు. వారందరినీ రెండు కిలోమీటర్ల లోపే రీ లొకేట్ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. మీరు ఆ ప్రకారం చేస్తున్నారా, లేదా?

శ్రీ కె.వి.వి. సత్యనారాయణ రాజు ః అధ్యక్షా, ఈ రాజీవ్ ఆవాస్ యోజన పథకం చాలా Extraordinary programme. అయితే, జిహెచ్ఎంసి కాకుండా, రాష్ట్రంలో ఉన్న మిగతా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కూడా ఈ పథకం అమలయ్యేలా చేస్తే బాగుంటుందని చెప్పి, ఆ విధంగా చేస్తున్నారా? ఒక వేళ చేయకపోతే, దానిని ఎప్పటిలోగా చేస్తారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సంబంధించి రాజీవ్ ఆవాస్ యోజన పథకం 2012-13 నుంచి మొదలవుతుంది. అక్కడ నుంచి ఐదు సంవత్సరాల పాటు ఈ ప్రాజెక్టు యొక్క కాలపరిమితిగా కేంద్రప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. రెండవది, ఈ స్లమ్స్‌కు సంబంధించి ప్రయారిటీ ప్రకారం డీపిఆర్స్ తయారు చేసి పంపించడం జరుగుతుంది. ఇది కేంద్ర ప్రభుత్వం వాళ్ళు టేకప్ చేసే ప్రయారిటైజేషన్ లిస్ట్ ప్రకారం వాటిని రిలీజ్ చేయడం జరుగుతుంది. అలాగే బెనిఫిషరీ షేర్ 30 శాతంగా నిర్ణయించారు. ఇది పేదవారికి భారంగా మారుతోందనీ, ఎస్.సి, ఎస్.టి.లకు, వితంతువులకు సంబంధించి, వికలాంగులకు, మైనారిటీలకు సంబంధించి దీనిని తగ్గించే ఆలోచన ఏమైనా ఉందా అని మరొక గౌరవ సభ్యులు అడిగారు. దీనికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ఎక్కడా కూడా వారికి వచ్చే హౌస్ హోల్డ్ ఆదాయంలో 25 శాతానికి మించి వారికి భారంగా ఉండకూడదని క్లారిటీగా ఇచ్చారు. మినిమమ్ బెనిఫిషరీ షేర్‌ను దానిని 12 శాతంగా నిర్ధారించడం జరిగింది. గౌరవ

సభ్యులు చెప్పినవిధంగా ULB Share plus beneficiary share రెండూ కలిపి వారు చూసినట్లున్నారు. అది స్థానిక లోకల్ బాడీలకు, మరియు బెనిఫిషరీ షేర్ రెండూ కలిపి ఉంది. కావున దయచేసి దానిని విడదీసి చూడవద్దని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా 10% in the case of SC, ST, BC, OBC and physically handicapped and other weaker sections అని కూడా ఆ గైడ్‌లైన్స్‌లో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. కాబట్టి దీనిమీద ఎలాంటి అపోహలు అవసరం లేదు.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి...

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, ఎన్విరాన్‌మెంటల్ అండ్ సోషల్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌లో బెనిఫిషరీ షేర్ జీరోగా చూపించడం జరిగింది. కాబట్టి బెనిఫిషరీ షేర్ ఎక్కడా కూడా పారంపర్య కార్యక్రమం కాదని సభ్యులు గుర్తించాలని మీ ద్వారా కోరుతున్నాను. దాని తరువాత స్లమ్స్‌లో అభివృద్ధి పేరిట దీనిని ఖాళీ చేయించి, ప్రణాళికాబద్ధంగా వారికి అన్యాయం జరిగే కార్యక్రమంగా మారుతుందని గౌరవ సభ్యులు అంటున్నారు. కానీ రీ లొకేషన్ చేసే కార్యక్రమం క్రింద నాలాలు, వాగులు, సరస్సులు మొదలైన ప్రాంతాలు ఏవైతే ప్రభుత్వం చేత గుర్తించబడి ఉన్నాయో వాటిని తప్పించి, మిగిలిన స్థలాలలో అక్కడే ఇన్‌ఫ్రాస్టక్చర్ అభివృద్ధి చేసేందుకు తగిన ఏర్పాటు జరిగేలా, అలాగే వీలైనంతవరకూ ఎక్కువమంది లబ్ధిదారులకు ఒకే ప్రాంతంలో ఉండేవిధంగానూ కల్పించడానికి ఆస్కారం ఉంటుంది. అదేవిధంగా వారికి ఇళ్ళు కట్టించి, షెల్టర్ జోన్లను ఏర్పాటు చేయడం కూడా కేంద్రప్రభుత్వ ఆదేశాల ప్రకారమే చేస్తున్నాము. ఇది పూర్తిగా పేదవారికి ఉపయోగంగా ఉండే పథకం. వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 20 శాతం చొప్పున షేర్ కూడా ఎన్విరాన్‌మెంటల్ అండ్ సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఉంది. అదేవిధంగా గృహాలకు సంబంధించి సుమారు 38 నుంచి 40 శాతం వరకూ రాష్ట్ర ప్రభుత్వాలు భరించవలసిన బాధ్యత కూడా ఉంది. కాబట్టి, ఈ పథకం వలన పేదవారికి భారం పడదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఇటీవల సబ్సిడీలు ఇచ్చే ఆలోచన ఏవైనా ఉందా?

శ్రీ ఎం. మహీధర రెడ్డి : గౌరవ సభ్యులు చేసిన సూచనలను తప్పకుండా పరిశీలిస్తాము. సాధ్యమయితే దానిని అమలుపరచడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎం. సుధాకర్ బాబు ( అసెంబ్లీ ): అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన విధంగా రాజీవ్ ఆవాస్ యోజన పథకం చాలా గొప్పది. కానీ దీనికి తగిన ప్రచారాన్ని మంత్రిగారు ఇవ్వడం లేదు. ఇది పేదలకు వంద శాతం ఉపయోగపడే పథకం. హైదరాబాదుతోపాటు, కర్నూలు జిల్లాకు కూడా ఈ పథకం వచ్చింది,

చాలా సంతోషం. ఈ పథకం ప్రజలందరికీ అర్థమయ్యే విధంగానూ, పేదలకు ఉపయోగపడే విధంగా 12 శాతం అంటున్నారు, వారికి వంద శాతం చొప్పున వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా అందరూ మురికి కూపాలలో ఉండే వారే. వారు ఇంత మొత్తం కట్టాలన్నా వారికి సాధ్యపడదు, అందరూ కూలీ నాలీ చేసుకునేవారే. కాబట్టి దీనికి సంబంధించి తగిన ఆలోచన చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, సభ్యులు చేసిన సూచనను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంది. ఇవన్నీ కూడా దశల వారీగా ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని అర్బన్ లోకల్ బాడీలనన్నింటిని కూడా ఈ పథకం క్రిందకు తీసుకురావడం జరుగుతుంది. ఇందులో మొట్టమొదటగా హైదరాబాదు జిహెచ్ఎంసీ క్రింద ఒక ప్రాంతంలో మాత్రం దీనిని ఒక మోడల్ క్రింద అంటే ఈ దేశంలో దీనిని ఐదు సిటీలలో గుర్తిస్తే, అందులో డిపిఆర్‌లను సకాలంలో సక్రమంగా అందచేశాము కాబట్టి, దీనిని ఒక మోడల్‌గా మొదట హైదరాబాదులో చేపట్టాము. దీనినిబట్టి జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించిన తరువాత ఇందులో సవరణలు, సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన తరువాత దీంట్లో ఎక్కువగా లబ్ధిదారునికి మేలు చేకూర్చే విధంగా, పర్మనెంట్‌గా ఉండే కార్యక్రమాల క్రింద దీనిని తీసుకురావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృతనిశ్చయంతో ఉన్నాయి.

డా. గేయానంద్ : అధ్యక్షా, స్లమ్ ఏరియాలలో రీ లొకేషన్‌కు సంబంధించి అభ్యంతరకరమైన ప్రాంతాలలో ఉండే వారిని మాత్రమే రీ లొకేట్ చేస్తామని అన్నారు. కానీ, ప్రభుత్వ స్థలాలలో పేదలు ఎవరైనా గుడిసెలు వేసుకుని ఉంటే, అటువంటి వారిని రీ లొకేట్ చేయం అని మంత్రిగారు చెప్పగలరా?

***ఉ.11.50***

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి: అధ్యక్షా! గౌరవ సభ్యులు వారికి ఏ సమస్యమీద, ఏ రకమైన వివరణ కావాలో దయచేసి చెప్పమనండి, వాటికి సంబంధించిన సంపూర్ణ వివరాలను రెవెన్యూ వారి నుంచి సమాచారం తెప్పించుకుని, వాటిలో అభ్యంతరాలు ఉన్నాయా లేదో పరిశీలించి తెలియ పరచడం జరుగుతుంది.

శ్రీ ఎం. రంగారెడ్డి ( అసెంబ్లీ ) : అధ్యక్షా! మంత్రిగారు మంచి ఉద్దేశ్యంతోని స్లమ్స్ ని డిస్టర్బ్ చేయము అంటున్నారు. దాదాపు 30 సంవత్సరాల నుంచి నివసించేవారిని కూడా డిస్మాంట్లింగ్ చేశారు. ఉదాహరణకు జవహర్‌నగర్‌లో డిస్మాంట్లింగ్ చేసారు, మంత్రిగారిని వాటి వివరాలు తెప్పించుకోమనండి.

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో దగ్గర దగ్గర నూరు స్లమ్స్ ఉన్నాయి. ఆ స్లమ్స్ ను ఒక డేటా చేసి ప్రజల పక్షాన ఒక ఆర్డర్ ఇవ్వమనండి, వేరేది తరువాత ముందు వున్నవారిని పోకుండా చూద్దాం సార్.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి: అధ్యక్షా! రంగారెడ్డి గారు చెప్పిన సూచనను స్వీకరించడం జరిగింది. బహుశా జవహర్‌నగర్ గురించి సంపూర్ణమైన సమాచారము వారి దగ్గర లేనట్టుంది. నా దగ్గర సమాచారం కొద్దిగా ఎక్కువగా ఉంది కాబట్టి వారు(రంగారెడ్డిగారు) మధ్యాహ్నం సమయంలో కానీ ఎప్పుడైనా నా దగ్గరకు వస్తే పూర్తి సమాచారాన్ని వారికి, సభ్యులకు అందచేస్తాము అధ్యక్షా.

Mr. Chairman: Now tea-break for 15 minutes.

(The House then adjourned at 11.53 a.m. for 15 minutes Tea Break.)

12.10 Pm

(THE HOUSE REASSEMBLED AT 12.10 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now, item III of the Agenda.

**PRESENTATION OF ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2012-2013**

MR. CHAIRMAN: On behalf of the Hon'ble Minister for Finance, Sri Anam Ramnarayana Reddy, Sri D. Sridhar Babu, Hon'ble Minister for Civil Supplies and Legislative Affairs will present the Annual Financial Statement (Budget) for 2012-2013.

---interruption from TRS---

శ్రీ నారాదాసు లక్ష్మణరావు : ( మైకు లేకుండా) అధ్యక్షా, కేంద్రంలో అయిదు రాష్ట్రాలకు ఎన్నికలు ప్రకటించిన మూలంగా, మన రాష్ట్రంలో బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా ప్రభుత్వం ఓటర్లను ప్రలోభ పెట్టడం అవుతుంది, అందులో మా శాసన సభ్యులను సెపరేటు చేసి గొంతు నొక్కడానికి ప్రయత్నం చేసినందుకు టీఆర్ఎస్ తరుపున వాకౌట్ చేస్తున్నాను. నేను ఒక్కడినే అనుకుంటున్నారు, మా వెంబడి నాలుగున్నర కోట్ల మంది ఉన్నారు. ఉభయ సభలు సీమాంధ్రుల నిలయాలుగా మారిపోయాయి. ఈ బడ్జెటును బహిష్కరిస్తున్నాం ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినందుకు వాకౌటు చేస్తున్నాను. ఇది రికార్డు చేయాలని అధ్యక్షుల వారిని కోరుతున్నాను. జై తెలంగాణ... జై తెలంగాణ.

(with the slogans 'Jai Telangana' Jai Jai Telangana' Sri Naradasu Laxman Rao, the Member of Telangana Rashtra Samiti staged walk out.)

శ్రీ డి. శ్రీధర్ బాబు ( మంథని ): అధ్యక్షా, శాసన సభలోనూ, శాసన మండలిలోనూ ఒకేసారి బడ్జెట్ ప్రవేశ పెట్టాల్సిన సాంప్రదాయాన్ని అనుసరించి గౌరవనీయులైన ఆర్థిక మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారి తరపున 2012-13 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అనుమతించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ అవకాశం కల్పించిన గౌరవ ముఖ్య మంత్రి గారికి మరియు గౌరవ ఆర్థిక శాఖా మంత్రి గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2012-13 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెడుతున్నాను.

(ఆర్థిక శాఖామాత్యులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి తరపున శాసనసభా వ్యవహారాలు మరియు పౌరసరఫరాల శాఖామాత్యులు శ్రీ డి. శ్రీధర్‌బాబు సభలో బడ్జెటును ప్రవేశపెట్టారు. )

MR. CHAIRMAN: It was good presentation of the Budget, by the Hon'ble Minister for Legislative Affairs. Congratulations, you have done a good job. Good cooperation from all the Members too. Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Tuesday the 21st day of February, 2012.

(The House then adjourned at 1.32 p.m. to meet again at 10.00 a.m. on Tuesday, the 21st day of February, 2012)